జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 10 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధరలు

**కేంద్రంతో గిరిజన కార్పోరేషన్ ఒప్పందం**

న్యూఢిల్లీ,మార్చి9(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులు సేకరించిన మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ కి కనీస మద్దతు

మిగతా1 2లో..

## సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

**రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు**

న్యూఢిల్లీ,మార్చి 9(ప్రజాజ్యోతి): దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక

మిగతా 2లో..

# మూసీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

## చెరువుల పునరుద్ధరణ కొనసాగుతుంది

- నిర్వాసితులకు డబుల్ ఇళ్లు ఇస్తాం
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభం
- చెరువుకు హారతి ఇచ్చిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి 9(ప్రజాజ్యోతి): మూసీ అభివృద్ధిని అడ్డుకోవడమంటే..తెలంగాణ పురోగతిని అడ్డుకోవడమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిర్వాసితుల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం. పేదవాడి ఇల్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదన్నారు. వరదల వల్ల ఇళ్లు మునిగిపోతే కుటుంబం మొత్తం నష్టపోతుంది. వరద ముప్పును తప్పించాలంటే చెరువులను పునరుద్ధరించాలి. మూసీని పునరుద్ధరించకుంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని అన్నారు.. భాజపా ప్రభుత్వాలు గంగా, సబర్మతి, సరయూ నదుల అభివృద్ధిని చేపట్టలేదా? మూసీ అభివృద్ధిని మాత్రం ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. మూసీ పునరుద్ధరణను వ్యతిరేకించడమంటే రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని, దీనివల్ల ఎవరికైనా నష్టం జరిగితే మంచి పరిహారం ఇచ్చి ఆదుకుంటాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి

మిగతా 12లో..



## ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

- ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా
- దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు
- ఇరాన్ సుప్రీం లీడర్‌కు రష్యా మద్దతు
- మొజ్తాబా ఖమేనికి పుతిన్ అభినందనలు

లెబనాన్, మార్చి9(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా ప్రకటించింది.

మిగతా 2లో..

## అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు
- ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ
- క్రీడాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి9(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఒలింపిక్స్‌లో

మిగతా 12లో..

## ఎనిమిదేళ్ల యుద్ధానికైనా సిద్ధం

- చమురు సంపద కోసమే ఈ యుద్ధం
- చమురునూ కబ్జాకు అమెరికా పన్నాగం
- ఇరాన్‌ను ముక్కలు చేసేందుకు కుట్ర
- దేశాన్ని కాపాడుకునేందుకే మా పోరాటం
- అమెరికా, ఇజ్రాయెల్‌కు లొంగే ప్రసక్తే లేదు
- ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వెల్లడి
- హోర్ముజ్ జలసంధి మూసివేతపై సంకేతాలు!

లెబనాన్, మార్చి9(ప్రజాజ్యోతి): అమెరికాపై ఇరాన్ సంచలన ఆరోపణలు చేసింది. తమ దేశాన్ని ముక్కలు చేయాలని అమెరికా కుట్ర పన్నిందని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ ఆరోపించారు. ఇరాన్‌కు చెందిన అపార చమురు సంపదపై నియంత్రణ కోసమే అమెరికా ఈ యుద్ధం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌ను బలహీనపర్చి, దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించడమే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ పనిచేస్తున్నాయని

మిగతా 2లో..



## ప్రజాసేవలో పోలీసులు ముందంజ

- సాయం కోసం ప్రజలు పోలీసుల వైపే చూస్తారు
- ప్రజలకు మీరున్నారనే ధైర్యం ఇందుకు కారణం
- నేరాల తీరు మారి.. సైబర్ క్రైమ్ పెరిగింది
- నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి
- పోలీస్ ఆఫీసర్స్ రీట్రీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి9(ప్రజాజ్యోతి): ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామో తెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమిలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి

మిగతా 12లో..

## కవితకు మళ్లీ నోటీసులు!

**లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..**

**కవిత సహా 23 మందికి నోటీసులు**

న్యూఢిల్లీ,మార్చి 9(ప్రజాజ్యోతి): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిందితులకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు నిందితులకు ఊరట కలిగిస్తూ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపించారు. ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు

మిగతా 2లో..



## రైతుబంధు పథకం బంద్.. రాహుల్ బంద్ స్టార్

### సిఎం రేవంత్‌పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు

రాజన్నసిరిసిల్ల,మార్చి9(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు



కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

# సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవం

## తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభకు ఏకగ్రీవం

రెండోసారి ఎంపీగా సింఘ్వీ ఎన్నిక.. ధృవీకరణ పత్రాలు అందచేత





హైదరాబాద్,మార్చి9(ప్రజాజ్యోతి): తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను వీరికి అందజేసినట్లు తెలిపారు. అభిషేక్ మను సింఘ్వీ తరఫున అడ్వకేట్ సుందర్ చౌహాన్ అందుకున్నారు. వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ

మిగతా 2లో..

## వివాదాలకు నేను దూరం

- పార్టీ ప్రయోజనాలే ముఖ్యం
- మీడియాతో వేం నరేందర్ రెడ్డి



హైదరాబాద్,మార్చి9(ప్రజాజ్యోతి): తాను వివాదాలకు దూరమని రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద వేం నరేందర్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీ ప్రయోజనాలే తన ప్రయోజనాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి తన వంతుగా చేయగలిగింది చేస్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌తో తనకు స్నేహం ఉందని

మిగతా 2లో..

## నకిలీ మందుల విక్రయంపై కఠిన చర్యలు

**మెడికల్ షాపులకు డీసీఏ ఎస్ఎంఎస్ అలర్ట్**

హైదరాబాద్,మార్చి9(ప్రజాజ్యోతి): నాణ్యతలేని మందుల విక్రయాన్ని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీసీఏ ఆధ్వర్యంలో బల్క్ ఎస్ఎంఎస్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులకు వెంటనే

మిగతా 12లో..

## ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రభావం

**కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత**

**బెంగళూరులో రెస్టారెంట్ల మూసివేత!**

**నేటినుండి మూసివేస్తున్నట్లు వెల్లడి**

న్యూఢిల్లీ,మార్చి 9(ప్రజాజ్యోతి): ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం బెంగళూరులోని

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది.చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## వివాదాలకు నేను దూరం

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. అయితే సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో తనకు తెలియదన్నారు. తనకు కొత్త విషయాలు నేర్చుకోవడమంటే ఇష్టమని పేర్కొన్నారు. ఇన్ని రోజులు తన పని.. పద్దతి ఒకలా ఉండేదని.. ఇకపై మరోలా ఉంటుందన్నారు. రాజ్యసభకు అవకాశం కల్పించిన పెద్దలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభకు ఎన్నికైనట్లుగా తాను ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నానని చెప్పారు. 2004 నుంచి 2009 వరకు తాను ఎమ్మెల్యేగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఇప్పటి నుంచి పార్లమెంట్ వేదికగా పని చేయబోతున్నానని తెలిపారు. తెలంగాణ సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభలో పోరాడతానని వేం నరేందర్ రెడ్డి వెల్లడించారు.

## ఏసీబీ వలలో చిక్కిన పోలీసులు

హైదరాబాద్,మార్చి9(ప్రజాజ్యోతి): సైబర్ క్రైం కేసులో అరెస్టు చేయకుండా ఉండడానికి ఫిర్యాదుదారుడు నుంచి లంచం తీసుకుంటూ ఇద్దరు ఆర్ఎస్సైలు ఏసీబీకి చిక్కారు.మల్కాగిజిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీ నగర్ సైబర్‌క్రైం పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు ఎస్సైలు ప్రమోద్ గౌడ్ , జటావత్ బాబు నాయక్ సోమవారం రూ. లక్ష లంచం తీసుకుంటుండంగా పట్టుబడ్డారు. ఎల్‌బీ నగర్ చౌరస్తాలో ఎస్సై జటావత్ బాబు ఈ డబ్బును తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో దాడుల నిర్వహించి పట్టుకున్నారు. లక్ష రూపాయల నగదును పట్టుకుని ఇద్దరిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా విధుల ఉల్లంఘులకు పాల్పడి లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ శాఖ సూచించింది. సోషల్ మీడియా నంబర్ 9440446106 అనే వాట్సప్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించింది.

## ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు ఇరాన్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై అమెరికా, ఇరాన్ దాడులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడుల కారణంగా వెలువడుతున్న పొగలు పర్యావరణానికి పెను ముప్పు అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఎంపిక కొలిక్కివచ్చింది. ఇరాన్‌లోని 88మంది మతగురువులతో కూడిన 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' కొత్త సుప్రీం లీడర్‌గా ఖమేనీ కుమారుడు మొజ్తబాను ఎన్నుకుంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అత్యంత రహస్య వ్యక్తిగా పేరొందిన మొజ్తబా ఖమేనీ, ఇరాన్ యుద్ధ వ్యూహంలో ఇప్పుడు కీలక పాత్ర పోషించనున్నారు. శక్తిమంతమైన రివల్యూషనరీ గార్డ్స్ ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తాయి. మొజ్తబా ఇప్పటివరకు ఎన్నడూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టలేదు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ ఎన్నిక కావడం పట్ల ఆ దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. అనేక మంది మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1969లో మషాద్ నగరంలో జన్మించిన మొజ్తబా, చిన్నతనం నుంచే తన తండ్రి షా పాలనను చూస్తూ పెరిగారు. ఇరాన్-ఇరాక్ యుద్ధంలో రివల్యూషనరీ గార్డ్స్ తరపున పోరాడారు. 1989లో తన తండ్రి అయాతుల్లా ఖమేనీ సుప్రీం లీడర్ అయిన తర్వాత, మొజ్తబా క్రమంగా తన పట్టును పెంచుకున్నారు. 2008 నాటి వికీలీక్స్ పత్రాలు ఆయన్ను తెర వెనుక అసలు అధికారిగా అభివర్ణించాయి. 2005, 2009 ఎన్నికల్లో అహ్మదీ నెజాద్ గెలుపులో మొజ్తబా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ నాయకత్వంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఏం జరుగుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఇరాన్ కొత్త నాయకుడు ఎవరైనా తమ ఆమోదం ఉండాలని, లేకపోతే వారు ఎక్కువ కాలం కొనసాగలేరని ట్రంప్ హెచ్చరించారు. మొజ్తాబా నాయకత్వాన్ని తాను అంగీకరించబోనని ఇప్పటికే ట్రంప్ స్పష్టం చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వీడియో సందేశం ద్వారా ఇరాన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇరాన్‌ను నిరంకుశత్వ పాలన నుంచి విముక్తి చేయడమే తమ లక్ష్యమన్న ఆయన, ఇరాన్ ప్రజలు తిరగబడితే ఇరు దేశాలు మళ్లీ మంచి మిత్రులుగా మారే రోజు ఎంతో దూరంలో లేదని పిలుపునిచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా ఎన్నికైన అయతొల్లా మొజ్తాబా ఖమేనికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అభినందనలు తెలిపారు. ఇరాన్‌కు మద్దతుగా ఉంటామని పుతిన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం పుతిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నికైన మొజ్తాబాకు శుభాకాంక్షలు. ఈ క్లిష్ట సమయంలో ఇరాన్‌కు రష్యా అండగా నిలబడుతుంది. ఇరాన్‌లోని మా స్నేహితులకు, వారి సమగ్రతకు రష్యా మద్దతుగా ఉంటుంది. మొజ్తాబా తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇరాన్ ప్రజల్ని ఏకతాటిపైకి తెస్తారని భావిస్తున్నాం. యుద్ధం కొనసాగుతున్న ఈ సమయంలో నాయకత్వం వహించడానికి మొజ్తాబాకు గొప్ప ధైర్యం, పట్టుదల కావాలని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఒకవైపు మొజ్తాబా ఎన్నికపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే, రష్యా మాత్రం మద్దతుగా నిలవడం విశేషం. ఈ యుద్ధ సమయంలో ఇరాన్‌కు రష్యా నైతిక మద్దతు ప్రకటించింది. ఇటీవలే ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్తో పుతిన్ ఫోన్లో మాట్లాడారు. దాడుల్లో మరణించిన ఖమేనీ, అతడి కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలు, సైనికులకు పుతిన్ సంతాపం తెలిపారు. దీనికి మసౌద్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను అక్కడి అసెంబ్లీ ఎన్నుకున్న సంగతి తెలిసిందే. 1969లో జన్మించిన మొజ్తాబా ఇరాన్‌లోనే మత గురువుల వద్ద విద్యనభ్యసించారు.

తాజాగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మొజ్తాబా తండ్రి, ఇరాన్ సుప్రీం లీడర్ అయిన అయతొల్లా ఖమేని, తల్లి, అతడి భార్య కూడా మరణించారు. మొజ్తాబా ఎన్నికతో అతడి మద్దతుదారులు ఇరాన్‌లో సంబరాలు చేసుకుంటున్నారు. కాగా.. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో ఇరాన్‌కు రష్యా ఇంటెలిజెన్స్ సహకరిస్తోందనే ఆరోపణలున్నాయి. దీనిపై అమెరికా కూడా ఆరోపణలు చేసింది.

## ఎనిమిదేళ్ల యుద్ధానికైనా సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. ఆ రెండు దేశాలు కలిసి దాడులు చేయడానికి ముందు కూడా, చాలా విడతల దౌత్య చర్చల్లో ఇరాన్ పాల్గొందని ఇస్మాయిల్ బఘయీ గుర్తుచేశారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయెల్‌లు తమ సైనిక చర్యను సమర్థించుకునేలా ప్రకటనలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇస్మాయిల్ బఘయీ ఈ కామెంట్స్ చేశారు."ఇరాన్ సార్వభౌమత్వానికి భంగం కలిగించాలని అమెరికా, ఇజ్రాయెల్ భావిస్తున్నాయి. మా దేశ ప్రజలను ఓడించాలని ఆ రెండు దేశాలు అనుకుంటున్నాయి. మానవత్వానికి విఘాతం కలిగించేలా అవి ప్రవర్తిస్తున్నాయి. ఇప్పుడు ఇవన్నీ అందరికీ తెలుసు. మేం మరింత వివరించాల్సిన అవసరమే లేదు. వెనెజువెలాలాగే ఇరాన్‌లోని అపారమైన చమురు సంపదపైనా అక్రమంగా నియంత్రణ పొందాలని అమెరికా భావిస్తోంది. వెనెజువెలా (17.17 శాతం), ఇరాన్(11.82 శాతం)లలోని 31 శాతం చమురు వనరులపై పట్టు సాధించాలని ఆ దేశం అనుకుంటోంది. ఇదే అమెరికా అతిపెద్ద వ్యూహం. దీనిపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదు" అని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ పేర్కొన్నారు. "మా దేశ భూభాగాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు మేం పోరాడుతూనే ఉంటాం. శత్రుదేశాలు చేస్తున్న క్రూరమైన దాడులను ఎదుర్కొని తీరుతాం. ఇజ్రాయెల్‌కు సాయం చేసేందుకే ఈ యుద్ధంలోకి దిగామని అమెరికా బహిరంగంగానే ఒప్పుకుంది. ఈవిషయాలన్నీ ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యాయి. ఇరాన్ ప్రజలూ ఇవన్నీ గ్రహించారు" అని ఇస్మాయిల్ బఘయీ తెలిపారు.

హెజ్బుల్లా, హమాస్, హౌతీల వంటి సంస్థలను ఆయన సమర్థించారు. ఇజ్రాయెల్ అణచివేతకు వ్యతిరేకంగానే వారు పోరాడుతున్నారని, మానవత్వం లేని పరిస్థితుల్లో బతుకుతున్న వారు తిరగబడటంలో తప్పులేదని అన్నారు. అలాగే పొరుగు దేశాలైన యూఏఈ, కువైట్, బహ్రెయిన్ వంటి వాటిపై దాడుల గురించి స్పందిస్తూ.. మా భూభాగంపై దాడి చేయడానికి అమెరికాకు మీ నేలని ఇవ్వకండి. ఒకవేళ అమెరికా దాడులకు మీరు సహకరిస్తే, మమ్మల్ని మేము కాపాడుకునే హక్కు మాకు ఉంటుంది అని కీలక హెచ్చరిక చేశారు. భారత్‌కు కూడా ఈ యుద్ధ సెగ తగులుతుందని, చమురు ధరల పెరుగుదల వల్ల నష్టపోయే భారత్ కూడా ట్రంప్‌పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధిని మూసివేయడంపై కూడా ఆయన స్పందించారు. ఇప్పటి వరకు ఇరాన్ దానిని మూసివేయలేదని, కానీ ఒకవేళ ఆ పరిస్థితి వస్తే మాత్రం అది అందరికీ మూసుకుపోతుందని హెచ్చరించారు. మరోవైపు యుద్ధంలో రష్యా, చైనా మద్దతుపై వస్తున్న వార్తలను ఆయన కేవలం మీడియా ఊహాగానాలుగా కొట్టిపారేశారు. శాంతి స్థాపన జరగాలంటే ప్రపంచ దేశాలు ట్రంప్, నెతన్యాహు దగ్గరకు వెళ్లి యుద్ధం ఆపమని చెప్పాలని, బాధితులైన ఇరాన్‌ను నియంత్రించమనడం సబబు కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా సంతోష్

### బాధ్యతలు స్వీకరించిన అధికారి

హైదరాబాద్,మార్చి9(ప్రజాజ్యోతి): గిరిజన సంక్షేమశాఖ నూతన సంచాలకులుగా సంతోష్ బి.ఎం బాధ్యతలు సవీకరించారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం సంతోష్ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో వారి వారి విధులు, పనులను గూర్చి సమీక్ష చేశారు. చేయవలసిన పనులను గూర్చి తనకు విభాగాల వారీగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ-ఫైల్స్ పెట్టడం కూడా ప్రారంభించాలన్నారు. విభాగాలవారీగా అధికారులు తమ విధులు, బాధ్యతల గురించి తనకు వివరాలు ఇవ్వాలని, ఆ మేరకు పనులు చేసుకుంటూ వెళ్తామని అన్నారు. గిరిజన సంక్షేమ పథకాలు అన్ని కూడా అడవులలో చివరి మజిలీలో ఉన్న చివరి గిరిజనులకు కూడా చేరేటట్లు ప్రణాళికలు రచించాలని, ప్రత్యేకించి గిరిజనుల ఆరోగ్యం, విద్యావకాశాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గిరిజన సంక్షేమం మీద పూర్తి అవగాహన ఏర్పరచుకుని వారం రోజులలో గిరిజన ప్రాంతాలలో పర్యటించి గిరిజన సమస్యలను, సంక్షేమ అవసరాలను తెలుసుకుని తదనుగుణంగా చర్యలు ÷ఖసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ బి.ఎం. కి గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ బాలు, గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల, జీసీసీ జీఎం ప్రతాప్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్లు పోచం, శ్రీమతి సంధ్యారాణి తదితర అధికారులు పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానించారు.

## సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

మొదటిపేజీ తరువాయి..

సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు రిఫైనరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ÷ూగా, ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్జీపీ భాగస్వాముల కోసం ప్రయత్నాలు చేస్తోందని, అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిస్తున్నాయని ఆ వర్గాలు చెప్పాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటనంత వరకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 100 డాలర్లు దాటకపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశంలోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.

## గిరిజన ఉత్పత్తులకు మద్దతు ధరలు

మొదటిపేజీ తరువాయి..

ధర అందించడానికి భారత ప్రభుత్వం, తెలంగాణ గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్-చైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ సబ్యసాచి ఘోష్, న్యూఢిల్లీలోని ట్రైఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజమురుగన్, ఎంఓయూపై సంతకం చేశారు. నిర్దేశిరచిన మార్గదర్శకాల ప్రకారం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది, గిరిజన సంక్షేమ శాఖ కింద ఉన్న తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్ర స్థాయిలో అమలు సంస్థగా పనిచేస్తుంది. అవగాహన ఒప్పందంపై సంతకం చేయడంతో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కార్యక్రమం నెరవేరింది. ప్రధానంగా చిన్న అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడిన గిరిజన రైతులు కనీస మద్దతు ధర ఏర్పాటు ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతారు. ÷ూష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల అధికార పరిధిలో అవసరమైన గోడౌన్లు మరియు హాత్ బజార్‌ల నిర్మాణానికి మద్దతు ఇస్తుంది .

# సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవం

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయానికి వచ్చి ధృవీకరణ పత్రం స్వీకరించారు. రాజ్యసభలో పలువురి సభ్యుల పదవి కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గురువారంతో నామినేషన్ల ప్రకియ ముగిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఇక.. సాయి అనే వ్యక్తి సైతం ఈ రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అతడి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో.. శుక్రవారం ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే ఇతరులు ఎవ్వరూ నామినేషన్ల దాఖలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ నుంచి నామినేషన్ల దాఖలు చేసిన అభిషేక్, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ తరపున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సాయన్న నామినేషన్ వేశారు. నిబంధన ప్రకారం పది మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో స్క్రూటినీ దశలోనే సాయన్న నామినేషన్ తిరస్కరణకు గురైంది. కాంగ్రెస్ తరపున బరిలో దిగిన ఇద్దరు ఏకగ్రీవం కావడానికి మార్గం మరింత సుగమం అయింది. అభిషేక్ మను సింఘ్వీ దేశంలో అత్యంత సీనియర్ న్యాయవాదుల్లో ఒకరు. ఏఐసీసీ కోటా కింద తెలంగాణ నుంచి మరొకసారి ఆయనకు కాంగ్రెస్ అవకాశం కల్పించింది. వేం నరేందర్ రెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో నరేందర్ రెడ్డికి రాజ్యసభ ఎంపీ పదవి రావడానికి ముఖ్యమంత్రే ప్రధాన కారణమని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి దిగే వరకు సీఎం సలహాదారుగా కొనసాగారు. నామినేషన్ నిబంధనల మేరకు ఆయన ముఖ్యమంత్రి సలహాదారు పదవికి రాజీనామా చేసి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో ఏకంగా 16 మంది ఆశావహులు ఉన్నప్పటికీ వేం నరేందర్ రెడ్డినే అదృష్టం వరించింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌లు అంతా ముక్తకంఠంతో మద్దతు పలకడంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు అయ్యేట్లు చేశారు. వేం నరేందర్ రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామవాసి. 67 ఏళ్ల వయస్సున్న నరేందర్ రెడ్డికి రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. 2004లో మహబూబాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.

# కవితకు మళ్లీ నోటీసులు!

మొదటిపేజీ తరువాయి..

ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో పాటు మొత్తం 23 మందిపై సీబీఐ అభియోగాలను డిశ్చార్జ్ చేస్తూ వారికి ఊరట కలిగించడం తెలిసిందే. అయితే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితులకు అనుకూలంగా రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కేసు విచారణలో భాగంగా నిందితులపై ఉన్న అభియోగాలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, కింది కోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వాలని సీబీఐ కోరింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు, నిందితులు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కాం కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లలోని కొన్ని అంశాలపై స్పష్టత లేదని, సాక్ష్యాధారాల సేకరణలో జాప్యం జరుగుతోందని కోర్టు అభిప్రాయపడింది. కొందరు నిందితులు తమపై ఉన్న కేసులను కొట్టివేయాలని (డిశ్చార్జ్) కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై రౌస్ అవెన్యూ కోర్టు సానుకూలంగా స్పందించింది. కేవలం ఆరోపణలతో కేసు దర్యాప్తు జరిగిందని, తగినన్ని ప్రాథమిక ఆధారాలు లేకుండా నిందితులను ఎక్కువ కాలం జైల్లో ఉంచడం లేదా విచారణను సాగదీయడం సరికాదని కోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే 23 మంది నిందితులపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేస్తూ వారి లిక్కర్ పాలసీ కేసు నుంచి విముక్తి కల్పించింది. సీబీఐ ఇప్పుడు ఈ అంశాలన్నింటినీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేస్తోంది. ఆప్ ప్రభుత్వం హయాంలో జరిగిన లిక్కర్ పాలసీ స్కామ్‌లో భారీగా ముడుపులు చేతులు మారాయని, దీని వెనుక ఉన్న 'సౌత్ గ్రూప్', ఇతర రాజకీయ నేతల ప్రమేయాన్ని నిరూపించడానికి మరింత లోతుగా దర్యాప్తు జరగాలని సీబీఐ వాదిస్తోంది.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల గ్రాట్యుటీ బకాయిలు చెల్లించాలి

- టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.మణిరామ్ సింగ్
- మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



**మంచిర్యాల, మార్చి 9 (ప్రజా జ్యోతి) :** సింగరేణి సంస్థలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు రావలసిన గ్రాట్యుటీ బకాయిలను తక్షణమే చెల్లించాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. మణిరామ్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు రిటైర్డ్ కార్మికులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రాట్యుటీపై సీలింగ్‌ను ఎత్తివేసి 20 లక్షలకు పెంచిన తరువాత రిటైర్డ్ కార్మికులకు వారు పనిచేసిన కాలానికి అనుగుణంగా రావలసిన సర్వీస్ గ్రాట్యుటీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉండగా, సింగరేణి యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గ్రాట్యుటీ చట్టాన్ని కూడా పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కార్మికులను మనోవేదనకు, ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఈ సమస్యపై రామగుండం ఏఎల్సీ, ఆర్ఎల్సీ అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. కేంద్ర కార్మిక శాఖ ప్రాంతీయ అధికారి సింగరేణి సంస్థ నుండి రికవరీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ యాజమాన్యం పట్టించుకోకుండా రిటైర్డ్ కార్మికుల పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. కాబట్టి ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకుని సింగరేణి రిటైర్డ్ కార్మికులందరికీ రావలసిన గ్రాట్యుటీ బకాయిలను త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి తగు చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. మణిరామ్ సింగ్, సారు మురళీధర్, కోడి వెంకటేశం, నామని వెంకటస్వామి, గూడెల్లి రాజయ్య, ఎ. శంకరయ్య, కొరపాటి గురవయ్య, మాయ మల్లయ్య, గుగులోత్ సరియా, పిట్టల నరసయ్య, గాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సర్పంచ్.వార్డ్ సభ్యులు, పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

చేసిన ఎమ్మెల్యే దంపతులువెడ్మ దృపద బొజ్జు పటేల్

పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలి





**ఖానాపూర్ మార్చి 9, (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కేంద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఘనంగా ఆదివారం రాత్రి మహిళా ది నోత్సవం జరిగింది ఉట్నూర్ మండల మహిళా సర్పంచ్‌లు, వార్డ్ మెంబెర్స్, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, మహిళా కార్యకర్తలకు ఖానాపూర్ ఎమ్మెల్యే దంపతులు వెడ్మ దృపద బొజ్జు పటేల్‌లు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు వురు మహిళా నాయకులు ఎ మ్మెల్యే పైన పాట పాడారు. మహిళలకు ప్రభుత్వం చేస్తు న్న కార్యక్రమాలను గు ర్తుచేసుకున్నారు. ఈ సంద ర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పురు షులతో సమానంగా మహిళ లు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రాణించాలని అన్నా రు. మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో రాణించి నప్పుడే స మాజంలో గుర్తింపు వస్తుందని, పురుషులు కూడా ఎ సంద ర్భంలోనైనా మహిళలను గౌర వించి అవకాశాలు కల్పించాలని అన్నారు. మహిళలందరూ ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, కాంగ్రెస్ మహిళా నాయ కులు , కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## దస్తురాబాద్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ మార్చి 9 (ప్రజాజ్యోతి) :** పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సజావుగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. బుట్టాపూర్, రేవోజీపేట్, మున్యాల్ తాండ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు అలాగే మున్యాల్ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి, భూత్కూర్ గ్రామంలో వివో, అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. పెర్కపల్లె గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, అకొండపేట గ్రామంలో వివో భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు సర్పంచులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తాను ఎప్పుడూ అండగా ఉంటాను

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
- మంచిర్యాల ఐటీఐలో షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభం







**మంచిర్యాల, మార్చి 9 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల పట్టణంలోని ఐటిఐ ప్రాంగణంలోని ఎటిసి కేంద్రంలో మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి ల్యాబ్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఎటిసి కేంద్రాలలో టాటా సంస్థ వారు ఆర్థిక సహాయాన్ని అందించి విద్యార్థులకు అవసరమైన యంత్రాలు, పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు వృత్తి నైపుణ్యత కలిగి ఉండాలని, షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా తక్కువ సమయంలో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలతో పాటు ఆసక్తి, అర్హత ఉన్నవారికి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 600 మంది అభ్యర్థులు వృత్తి విద్య నేర్చుకుంటున్నారని, వీరిలో 80 మంది విద్యార్థినుల కొరకు మూత్రశాలలు, ఇతర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ అభ్యర్థుల కొరకు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, ఇందులో 100 మంది అభ్యర్థులకు వసతి కల్పించి 3 నెలల కోర్సు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో ఐ.టి. పార్క్ మంజూరు అయిందని, పనులు వేగవంతం చేసి స్థానిక నిరుద్యోగ యువతకే కాకుండా బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి సైతం ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకు అభివృద్ధి చెందామని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ స్వయంకృషితో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా పూర్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి, జన్నారం ప్రాంతాలలో ఎ టి సి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృత్తి విద్యలో నైపుణ్యత గల వారికి రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందించడం జరుగుతుందని, వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం 100 శాతం హాజరు అవ్వాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసం ఉత్పత్తి ఉత్పాదకత సరిపడా అందించేందుకు జాబ్ మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం జరుగుతుందని, నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటీఐలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో పలు షార్ట్ టర్మ్ కోర్సులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వై. రమేష్ మాట్లాడుతూ షార్ట్ టర్మ్ కోర్సులు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ముఖ్యమైన మెట్టులుగా నిలుస్తాయని తెలిపారు. పరిశ్రమలలో జరుగుతున్న తాజా మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ కోర్సులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. తక్కువ కాలంలో కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా విద్యార్థులు తక్కువ సమయంలోనే ప్రాక్టికల్ మరియు సాంకేతిక పరిజ్ఞానం పొందగలరని ఆయన తెలిపారు. దీర్ఘకాలిక కోర్సులతో పోలిస్తే ఈ కోర్సులు తక్కువ ఖర్చుతో పూర్తవుతాయని, కొద్ది వారాల్లోనే పూర్తి చేసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా విద్యార్థులు మరియు ఉద్యోగులు తమ నైపుణ్యాలను నవీకరించుకునేందుకు ఈ కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ మంచిర్యాలలో రెండు వారాల వ్యవధితో షార్ట్ టర్మ్ కోర్సులు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతి కోర్సులో 20 సీట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. నిర్వహించనున్న కోర్సుల వివరాలను ప్రిన్సిపల్ తెలిపారు. సీఎన్సీ లాత్ మెషిన్ ఆపరేషన్ ప్రోగ్రామింగ్ పై బేసిక్ కోర్స్, సీఎన్సీ మిల్లింగ్ మెషిన్ ఆపరేషన్ మరియు ప్రోగ్రామింగ్ పై బేసిక్ కోర్స్, క్యాడ్ ద్వారా జూనియర్ ప్రొడక్ట్ డిజైనర్ (2డి అండ్ 3డి ఫీచర్లు),జూనియర్ రోబోటిక్స్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామర్ -- ఆర్క్ వెల్డింగ్,,ప్రాసెస్ కంట్రోల్ మరియు ఆటోమేషన్ పై అవగాహన కోర్స్ఎలక్ట్రిక్ వాహనాల (ఈవి ) పై బేసిక్ కోర్స్ఈ షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా విద్యార్థులు తక్కువ సమయంలోనే ఉపయోగకరమైన నైపుణ్యాలను సంపాదించి మంచి ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశాలు పెరుగుతాయని ప్రిన్సిపాల్ వై. రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, 51వ డివిజన్ కార్పొరేటర్ నీలం స్వప్న--శ్రీనివాస్, ఇతర కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాన్ని మౌనం చేయడం ప్రజాస్వామ్యాన్ని చంపడమే

ప్రధాని మౌనంపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆగ్రహం




**మంచిర్యాల, 9 మార్చి (ప్రజా జ్యోతి) :** దేశంలో ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే విధంగా జరుగుతున్న పరిణామాలపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమీపంలో ప్రతిపక్ష ఎంపీలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ మెట్ల వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి కూర్చొని "సైలెన్సింగ్ ఒప్పొసిషన్ = కిల్లింగ్ డెమోక్రసీ " అనే ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో చర్చించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం కూడా ముఖ్యమైన భాగమని అన్నారు. ఇక విదేశాలకు ఉపాధి కోసం వెళ్లిన అనేక మంది భారతీయులు ప్రస్తుతం యుద్ధ ప్రాంతాల్లో ఇరుక్కుపోయిన పరిస్థితి ఆందోళనకరమని ఎంపీ తెలిపారు. అలాంటి ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం మౌనం పాటించడం తగదని, అక్కడ ఉన్న భారతీయుల భద్రత కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉండా లంటే అన్ని వర్గాల అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ప్రతిపక్షాన్ని అణచివేయడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుందని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## అన్నీ రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి





**మంచిర్యాల, 9, మార్చి (ప్రజా జ్యోతి) :** దేశంలో మహిళల అభివృద్ధి, సాధికారత కోసం కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ ముందుకు సాగుతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునాథ్ వెరబెల్లి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జిల్లా ఉపాధ్యక్షురాలు జోగుల శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన మహిళలకు రఘునాథ్ వెరబెల్లి, నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, వికసిత్ భారత్ – 2047 లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని తెలిపారు. మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. దేశంలో ఒక ఎస్టీ మహిళ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా నియమించడం, నిర్మల సీతారామన్‌ను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు అప్పగించడం మహిళా సాధికారతకు ఉదాహరణలని అన్నారు. మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జోగుల శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే అమరరాజుల శ్రీదేవి, కార్పొరేటర్లు బొట్ల వనిత, తోటపల్లి రాజేశ్వరి, దొనబండ సర్పంచ్ బేతు రమాదేవి, గుర్రాల లావణ్య, వాణి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వంటగది, భోజనశాల శుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 4వ రోజు కార్యక్రమం






**మంచిర్యాల, మార్చి 9 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాలుగవ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో వంటగది మరియు భోజనశాల శుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల వంటగది, భోజనశాల మరియు ఆహార పదార్థాలు నిల్వ చేసే గదులను పూర్తిగా శుభ్రపరిచి శానిటేషన్ చర్యలు చేపట్టారు. విద్యార్థినులకు అందించే ఆహారం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేందుకు వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అత్యంత ముఖ్యమని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా వంటగదిలో ఉపయోగించే పాత్రలు, నిల్వ చేసే కంటైనర్లు, ఆహార పదార్థాలు ఉంచే ప్రదేశాలను శుభ్రపరిచి పరిశుభ్రత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకున్నారు. భోజనశాలలో కూడా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినులకు పరిశుభ్ర వాతావరణంలో భోజనం అందేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అనుష ఆధ్వర్యంలో నిర్వహించగా, డైట్ ఇన్‌చార్జ్ బి.ప్రియాంక, అధ్యాపక బృందం మరియు కళాశాల సిబ్బంది పాల్గొని శుభ్రత కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నామని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

## 14 నెలల తర్వాత సిపిఆర్ఎంఎస్ -(ఎన్.ఇ) బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సమావేశం




**మంచిర్యాల, 9, మార్చి (ప్రజాజ్యోతి) :** సిపిఆర్ఎంఎస్-(ఎన్.ఇ) బోర్డ్ ఆఫ్ ట్రస్టీ (బిఓటి) సమావేశం 14 నెలల విరామం తర్వాత ఈనెల (మార్చి 13, 2026) న కోల్‌కతాలో నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కోల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ఆర్) గౌతమ్ బెనర్జీ తాజాగా అధికారిక లేఖ ద్వారా వెల్లడించారు. గత బోర్డ్ ఆఫ్ ట్రస్టీ సమావేశం 2024 డిసెంబర్ 9న రాయ్‌పూర్‌లో నిర్వహించబడింది. అనంతరం తదుపరి సమావేశానికి సంబంధించిన లేఖను 2025 డిసెంబర్‌లో జారీ చేసినప్పటికీ, దేశవ్యాప్తంగా ఏర్పడిన విమాన సంక్షోభం కారణంగా సమావేశం వాయిదా పడింది. ఇప్పుడు ఈ నెల 13న కోల్‌కతాలో సమావేశం జరగనుందని తెలిపారు. ప్రతిపాదిత సమావేశంలో గత సమావేశ నిమిషాల నిర్ధారణ, యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌పై సమీక్ష, 2024--25 ఆడిట్ నివేదికపై చర్చ, పథకం స్థిరత్వం, నిధుల పెట్టుబడులు వంటి కీలక అంశాలు చర్చించనున్నారు. ఇక కోల్ ఇండియా అపెక్స్ జెసిసీ సమావేశం కూడా మార్చి 9న కోల్‌కతాలో జరగనున్నట్లు సమాచారం. ఈ సమావేశాలలో తీసుకునే నిర్ణయాలు ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై ప్రభావం చూపనున్నాయని తెలుస్తోంది.

## ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



**ఖానాపూర్ మార్చు 9 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 9 మార్చి నుండి 11 మార్చి వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని ఎన్నికల అధికారులు కామోజీ వేణుగోపాల్ షబ్బీర్ పాషలు ఒక ప్రకటన తెలిపారు 12 మార్చిన నామినేషన్ల స్క్రూటిని నిర్వహించబడుతుందని 16 మార్చి వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు.

కాగా, 26 మార్చిన ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు కమోజీ వేణుగోపాల్ షబ్బీర్ పాషా తెలిపారు.

**మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు :** బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మొదటి రోజు సోమవారం న్యాయవాది మాట్టేరి రాజశేఖర్ తన నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. నామినేషన్ సందర్భంగా న్యాయవాదులు రాజురా సత్యం బా శెట్టి శివ కుమార్ కమలాకర్,ఐ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం - సర్పంచ్



**నేరడిగొండ మార్చి 09(ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామ సర్పంచ్ సింగారపు వసుంధర నవీన్ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సింగారపు వసుంధర నవీన్ మాట్లాడుతూ గ్రామంలో గల ప్రజలకు అంటూ రోగాలు దోమల వల్ల కలిగే వ్యాధులను రాకుండా గ్రామంలో గల వీధులలో పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా ఉంచడమే తన లక్ష్యమని అన్నారు. అనంతరం ప్రతి ఇంటిలో గల చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు పంపించారు. ఇందులో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,మల్టీ వర్కర్లు తదితరులు ఉన్నారు.



## మహిళలు సమాజానికి మార్గదర్శకులు: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, మార్చి 9 (ప్రజాజ్యోతి): నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా అధికారులను అదనపు



కలెక్టర్ ఖీమ్యా నాయక్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో మహిళా అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, డీఆర్డీఓ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఏఓ భాను ప్రకాష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

- అధికారులకు అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, మార్చి 9 (ప్రజాజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు



కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడం అధికారుల బాధ్యత అని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 35 దరఖాస్తులు అందాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ అర్జీలను వారంలోపే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. కార్యాలయాల్లో ఫైళ్లను సక్రమంగా నిర్వహించి పెండింగ్ ఫైళ్లు లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 96 దరఖాస్తులు

గద్వాల మార్చి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 96 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన






దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులకు శ్రీకారం- 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్

గద్వాల మార్చి 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి): గద్వాల పట్టణంలోని 21వ,వార్డులో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పనులను సోమవారం వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులోని డ్రైనేజీలను శుభ్రపరచడం,చెత్తను తొలగించడం వంటి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.వార్డు పరిధిలో పరిశుభ్రతను మెరుగుపర చేందుకు మున్సిపాలిటీ సిబ్బంది విస్తృతంగా శ్రమించారు.ఈ



కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మన్సూర్,అహ్మద్,ఇంజినీరింగ్ సిబ్బంది,వార్డు ఆఫీసర్ హిమర్శి,అలాగే మున్సిపాలిటీ శానిటేషన్ మరియు డ్రైనేజీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ మాట్లాడుతూ,కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన మున్సిపాలిటీ సిబ్బందిని అభినందించారు.వార్డులో పరిశుభ్రత,అభివృద్ధి పనులను మరింత వేగంగా కొనసాగిస్తామని తెలిపారు.

# గుంతలున్నా గంత సోయి లేదా..?

- గడియారం చౌరస్తా కాదు గుంతల చౌరస్తా..!...₹1200 కోట్ల నిధులు... కానీ రోడ్లపై గుంతలే గుంతలు నగర నడిబొడ్డున రోడ్ల దుస్థితి.

మహబూబ్ నగర్ మార్చి 09 ( ప్రజా జ్యోతి బ్యూరో ) "గడియారం గడుగుడుమంటే... రోడ్లు గుంతల గాథ!" నగర అభివృద్ధి మాటల్లోనేనా.. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, కార్పొరేషన్‌గా రూపాంతరం చెందినా, నగర రోడ్ల పరిస్థితి మాత్రం "పేరు పెద్దది – పని చిన్నది" అన్నట్టే కనిపిస్తోంది. పట్టణ నడిబొడ్డున ఉన్న గడియారం చౌరస్తా వద్ద రోడ్డు గుంతలతో నిండిపోయి వాహనదారుల్ని రోజూ పరీక్షిస్తున్నా, నగర పాలకులు మాత్రం "చూసీ చూడనట్టే" ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గడియారం చౌరస్తా, పాత బస్టాండ్, అశోక్ టాకీస్, తెలంగాణ చౌరస్తా... ఇలా నగరంలోని కీలక మార్గాల్లో రోడ్లపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలు చూస్తే "కళ్లకు గంతలు కట్టుకున్నారా?" అన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. ఈ మార్గాల్లో రోజూ వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. గుంతల మధ్య వాహనం నడపడం అంటే " ముండ్లపై నడిచినట్లే" అని వాహనదారులు వాపోతున్నారు. అయితే విచిత్రమేమిటంటే...



ప్రజలు తమ దుస్థితిని తామే నిందించుకుంటున్నారు గానీ, అధికారులను లేదా ప్రజాప్రతినిధులను నిలదీయడం మాత్రం కనిపించడం లేదు. "నిద్రపోయిన వాడిని లేపొచ్చు గానీ, నిద్రపోయినట్టు నటించేవాడిని లేపలేం" అన్న సామెత ఇక్కడ మన నాయకులకు సరిగ్గా సరిపోతుందని పలువురు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు, మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని రూ.2000 కోట్లతో అభివృద్ధి చేస్తామని ఢంకా బజాయించి గొప్పలు చెప్పే నాయకులకు, నగర




నడిబొడ్డున ఉన్న గుంతలు మాత్రం కనబడకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. "దేగకు మాంసమే కనిపిస్తుంది" అన్నట్టుగా, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న రూ.1200 కోట్ల అభివృద్ధి నిధులపై మాత్రం అందరి కన్ను పడుతోంది కానీ, రోడ్లపై ఉన్న గుంతలు మాత్రం ఎవరికీ కనిపించడం లేదని నగరవాసులు సెటైర్లు వేస్తున్నారు. గడియారం చౌరస్తాలో గడియారం మాత్రం ప్రతి నిమిషం గడుగుడుమంటూ సమయం చెప్పుతోంది. కానీ ఆ గడియారం కింద ఉన్న రోడ్డు పరిస్థితి మాత్రం "కాలం గడిచినా మారని కథ"గా మిగిలిపోయింది. "చెయ్యి ఉన్నవాడికి పని ఉండదు, పని ఉన్నవాడికి చెయ్యి ఉండదు" అన్నట్టు పరిస్థితి మారింది. ఇప్పటికైనా నగర పాలకులు మేల్కొని రోడ్లపై ఏర్పడ్డ గుంతలను వెంటనే పూడ్చి, వాహనదారులు పడుతున్న ఇబ్బందులకు ముగింపు పలకాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే... గడియారం చౌరస్తా పేరు త్వరలోనే "గుంతల చౌరస్తా"గా మారినా ఆశ్చర్యం లేదేమో!

# కాంగ్రెస్ కోసం పనిచేసిన వారందరికీ సముచిత స్థానం

- శ్రీరంగాపురం మండల కమిటీని త్వరలో ప్రకటిస్తాం – ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 9 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శివ సేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం



ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి పాల్గొన్నారు. పార్టీ తరపున ప్రస్తుతం నిర్వహిస్తున్న అంతర్గత ఎన్నికల ద్వారా బూత్ స్థాయి అధ్యక్షులను నియమిస్తున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధ్యక్షుడు, గ్రామ అధ్యక్షుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని, వారి బాధ్యతలు గ్రామ సర్పంచ్ స్థాయిలో ఉంటాయని పేర్కొన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కమిటీలో 21 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పార్టీలో ఉండి పార్టీ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం చూపే వారిని దూరంగా ఉంచడం మంచిదని సూచించారు. ఎక్కడ పార్టీ కార్యక్రమం జరిగినా స్థానిక నాయకులు తప్పకుండా హాజరుకావాలని, అందరూ ఐక్యంగా



ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల కమిటీకి సంబంధించిన ఆశావాహుల పేర్లను ఈ సందర్భంగా నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మండల కమిటీని త్వరలో ప్రకటించనున్నట్లు వెల్లడించారు. అలాగే నూతనంగా ఎన్నికయ్యే నాయకులు జూమ్, వాట్సాప్ వంటి డిజిటల్ వేదికలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దిలేటి, జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు రాములు యాదవ్, పీసీసీ జనరల్ సెక్రటరీ నందిమల్ల యాదయ్య, ఓబీసీ జనరల్ సెక్రటరీ కోట్ల రవి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు పరిశీలించిన అదనపు ఎస్పీ కె.శంకర్

గద్వాల మార్చి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్ పరిశీలించారు. మొత్తం 5 అర్జీలు అందగా,బాధితులతో ఆయన నేరుగా మాట్లాడి వారి సమస్యలను



తెలుసుకున్నారు.అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి వినతులను స్వీకరించి, ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూ వివాదాలకు సంబంధించినవి 2, ప్లాట్లకు సంబంధించినది 1,డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వడం లేదన్న ఫిర్యాదు 1,ఇతర అంశాలకు సంబంధించినది 1గా నమోదయ్యాయి.

# దోపిడీ కేసులో నిందితుడికి 2 ఏళ్ల జైలు శిక్ష

- నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ కేసులో స్పెషల్ మొబైల్ కోర్టు తీర్పు

మహబూబ్‌నగర్, మార్చి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలోని నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దోపిడీ కేసులో నిందితుడికి మహబూబ్‌నగర్ స్పెషల్ మొబైల్ కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. 2024 డిసెంబర్ 7న నవాబ్‌పేట్ మండలం కాకర్లపహాడ్ గ్రామ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. నిందితుడు పుంటికూర కర్ణాకర్ రెడ్డి (కుచూర్ గ్రామం, నవాబ్‌పేట్ మండలం) బాధితురాలిని ఉడందాపూర్ గ్రామానికి వదిలేస్తానని చెప్పి తన మోటార్ సైకిల్‌పై తీసుకెళ్లాడు. అనంతరం కాకాజాల గ్రామ అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి, బీర్ బాటిల్‌తో తలపై దాడి చేసి గాయపరిచి ఆమె వద్ద ఉన్న సుమారు 4 గ్రాముల బంగారు నల్లపుసల దండ, సుమారు 20 తులాల వెండి కాళ్ల గొలుసులు దోచుకుని మోటార్ సైకిల్‌పై పరారయ్యాడు. దోచుకున్న ఆభరణాల విలువ సుమారు రూ.20 వేలుగా పోలీసులు పేర్కొన్నారు.



ఈ ఘటనపై నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 263/2024 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేయగా కేసు మహబూబ్‌నగర్ స్పెషల్ మొబైల్ కోర్టులో విచారణకు వచ్చింది. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 309(6) ప్రకారం నిందితుడికి రెండు సంవత్సరాల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి మొహద్ మునవర్ హుస్సేన్ తీర్పు వెలువరించారు. ఈ కేసు దర్యాప్తును మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ సీఐ గాంధీ నాయక్ నిర్వహించారు. కోర్టులో ప్రభుత్వ తరపున ఏ పిపి ఎస్.ఎన్. విశ్వరేఖ వాదనలు వినిపించారు. ప్రస్తుతం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా విక్రమ్ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్నారు. కేసు డాక్యుమెంటేషన్ పనులను సీడీఓ ఎం. విజయ్ కుమార్, పీసీ 1095 నిర్వహించారు. ఈ కేసులో నిందితుడికి తగిన శిక్ష విధించబడినందుకు విచారణలో పనిచేసిన న్యాయశాఖ, పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ... 36 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేత

- 245 గ్రామాలు, 3 మున్సిపాలిటీలకు తాత్కాలికంగా అంతరాయం
- ముందస్తుగా నీరు నిల్వ చేసుకోవాలని అధికారుల విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, మార్చి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మరికల్ సమీపంలోని మన్యంకొండ – నారాయణపేట రహదారి మార్గంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌లో భారీ లీకేజీ ఏర్పడడంతో నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పైప్‌లైన్‌లో దెబ్బతిన్న భాగాన్ని తొలగించి కొత్త పైపుతో భర్తీ చేయడానికి ఈ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మార్చి 9 సాయంత్రం 6 గంటల నుండి మార్చి 11 ఉదయం 6 గంటల వరకు (36 గంటల పాటు) నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ అధికారులు ప్రకటించారు. మన్యంకొండ నీటి శుద్ధి కర్మాగారం నుండి నీటి సరఫరా పొందుతున్న దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఈ షట్‌డౌన్ వల్ల ప్రభావితమవనున్నాయి.

పూర్తిగా ప్రభావితమయ్యే మండలాలు దేవరకద్ర, నర్వా, మరికల్, ఉట్కూర్, నారాయణపేట, దామర్‌గిద్ద కాగా, పాక్షికంగా కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు ప్రభావితమవుతాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా మక్తల్, దేవరకద్ర, నారాయణపేట మున్సిపాలిటీలు కూడా నీటి సరఫరా అంతరాయం ఎదుర్కొంటాయి. మొత్తం 245 గ్రామాలు మరియు 3 మున్సిపాలిటీలకు ఈ సమస్య ప్రభావం చూపనుంది. అందువల్ల ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకుని సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## బాలికలు,మహిళల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

ఉండవల్లి మార్చి 09 (ప్రజా జ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లాలో బాలికలు,మహిళల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని,జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు.ఈ క్రమంలో ఉండవెల్లి మండలంలోని ఆ పరిషత్ హై స్కూల్లో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు,పబ్లిక్ ప్రదేశాలలో మహిళలకు ఎదురయ్యే ఇబ్బంది



/ప్రమాద ఘటనలు,వాటిని ఎలా గుర్తించాలి,వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు.బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు,స్కూళ్లు,కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 కు సంప్రదించాలని సూచించారు.ఇట్టి సమయంలో కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు.ఫిర్యాదు వచ్చిన




వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని,ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది.జిల్లా పోలీస్ శాఖ బాలికలు,మహిళల భద్రత,గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని,ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పి.సి.లు హనుమంతు,యశ్వంత్,లోకేశ్వరీ హెడ్మాస్టర్ హేమలత,ప్రణీత కుమారి,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి:న్యాయమూర్తి ఎస్.రవికుమార్

గద్వాల మార్చి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ కాదగిన వీలైనన్ని ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని మొదటి అదనపు ప్రధాన న్యాయమూర్తి ఎస్.రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయం చేసి క్రిమినల్ కేసుల రాజీపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు.అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా పోలీసులు చొరవ తీసుకోవాలని ఆయన తెలిపారు.రాజీ మార్గమే రాజమార్గమని,కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృథా చేసుకోకుండా రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి టి.లక్ష్మి , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.వి.హెచ్.పూజిత,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ఉదయ నాయక్,అడిషనల్ ఎస్పీ శంకర్,ఏపీపీ భవాని,వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ టీచర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన

వంగూరు మార్చి 9 ( ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలో కస్తూరిబాగాంధీ బాలిక వికాస విద్యాలయం మరియు పట్టణ గురుకులాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దాటవేత వైఖరికి నిరసనగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి పోరాటంలో భాగంగా ఈ రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల కేంద్రంలో ఉద్యోగస్తులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. చిన్నయ్య గారు మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ ఎస్, ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న కూడా చాలీచాలని వేతనాలు గానే ఉన్నాయని, గత సంవత్సరం 29 రోజులు సమ్మె చేసిన సమయంలో ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు అంగీకరించిన అంశాలు ఇప్పటివరకు అములుకు నోచుకోలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్ ఓలను ప్రిన్సిపాల్ గా, సిఆర్టీలను జూనియర్ లెక్చరర్లుగా, సిఆర్ పీ, పిఇటీ, సిఆర్ పిలను స్కూల్ అసిస్టెంట్ లుగా పరిగణించి కనీస మూల వేతనాన్ని చెల్లించాలని, ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని అన్నారు. కేజీబీవీ లలో కేర్ టేకర్లను నియమించి రాత్రి కాపలా డ్యూటీల నుండి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు అయినా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 16న జిల్లా కేంద్రంలో, మార్చి 20న చలో అసెంబ్లీ నిర్వహించి పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎఫ్ డబ్లుఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె లింగమయ్య గారు, కేజీబీవి యస్ ఓ కృష్ణవేణి గారు, వంగూరు మండల కమిటీ అధ్యక్షులు ఈ. జంగయ్య, ప్రధాన కార్యదర్శి యస్ మల్లేష్, జిల్లా నాయకులు కె. సత్యనారాయణ, యం. పుల్లయ్య , బి. నాగభూషణం, సిఆర్పీలు లక్ష్మణ్, వేదమూర్తి, కంప్యూటర్ ఆపరేటర్ ఆంజనేయులు, యం ఐ యస్ రహమాన్, కేజీబీవి టీచర్లు స్వాతి,సరిత, వెంకటమ్మ, జయప్రద, ఇందిరా, మౌనిఖ,తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్, అరటి సాగుపై శిక్షణా కార్యక్రమం




దామెర, మార్చి 09 (ప్రజా జ్యోతి) : ఉద్యాన శాఖ అధ్వ ర్యములో దామెర మండలం ఊరుగొండ గ్రామంలో అరటి సాగులో నూతన పద్ధతులపై, ఉద్యాన శాఖ పథకాలపై, రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమల, అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లారెడ్డి కళాశాల హైదరాబాదు అరటి సాగులో వేసవి సంరక్షణ సస్యరక్షణ చర్యలపై, అరటి గెల బ్యాగింగ్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానశాఖ అధికారి బిమానస అయిలుపామ్ సాగులో చేపట్టవల్సిన ఈ జాగ్రత్తలను, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులపై వివరించారు. ఉద్యానశాఖ ద్వారా అందుబాటులో ఉన్న కూరగాయల మినికిట్లు, ప్లాస్టిక్ క్రేట్స్ ఇతర పథకములను రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రావణ్, దమన్నపేట సర్పంచి నవీన్ గౌడ్, ఉద్యాన విస్తరణ అధికారీ దేవేందర్, రాంచరణ్ ఆయిలు ఇండిస్ట్రీస్ ప్లాంట్ మానిటరింగ్ అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్స్ అరుణ్, రంజిత్, రైతులు వైకుంఠం, బుచ్చిరెడ్డి తన ఆయిల్ పామ్ తోటలో పాటించిన మెలుకువలను ఇతర రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామల రైతులు పాల్గొన్నారు.



# సబ్సీడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

**– అధికారుల నిర్లక్ష్యం వల్ల బడ్జెట్ వెనక్కి వెళ్లే పరిస్థితి**



ధర్మసాగర్, మార్చి 9(ప్రజాజ్యోతి) : రైతుల సాగు ఖర్చులు తగ్గించి వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానైజేషన్ పథకం కింద ధర్మసాగర్ మండలం వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణంలో రైతులకు సబ్సీడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు యంత్ర పరికరాలను అందజేశారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి దిగుబడులు పెంచుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం రైతులకు వివిధ పథకాల ద్వారా సహాయం అందిస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల బడ్జెట్ వెనక్కి వెళ్లే పరిస్థితి అయితే మండలంలో ఈ పథకానికి సంబంధించిన సబ్సీడీ నిధులపై వ్యవసాయ అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో కేటాయించిన బడ్జెట్ పూర్తిగా వినియోగం కాకుండా వెనక్కి వెళ్లే పరిస్థితి నెలకొన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. పథకం గురించి రైతులకు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం కారణంగా పలువురు రైతులు ఈ అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు కూడా నిర్లక్ష్యంగా స్పందించారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు అందాల్సిన సబ్సీడీ నిధులు వృథా కాకుండా అధికారులు చొరవ తీసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

# పాలకవర్గం తీర్మానం చేసిందట.. కానీ ఖాతాల్లో కనిపించని డబ్బులు..!

పర్వతగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్ల వ్యవహారం ఇప్పుడు గ్రామస్తుల్లో అనుమానాలకు తావిస్తోంది. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్నులు వసూలు చేసినప్పటికీ ఆ డబ్బులు అధికారిక ఖాతాల్లో జమ కాలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ పాలకవర్గం తీర్మానం పేరుతో ఇంటి పన్నులు వసూలు చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఆ మొత్తాల లెక్కలు స్పష్టంగా నమోదు కాలేదని గ్రామస్థులు అంటున్నారు.గ్రామంలోని పలు ఇళ్లకు ఇంటి నంబర్లు ఉన్నప్పటికీ, వాటికి సంబంధించిన పన్నులు రికార్డుల్లో కనిపించకపోవడం మరో అనుమానానికి దారి తీస్తోంది. కొన్ని చోట్ల ఇంటి పన్నులు వసూలు చేసినట్లు చెప్పినా, ఆ మొత్తాలు పంచాయతీ ఖాతాల్లో జమ అయ్యాయా లేదా అన్నది స్పష్టత లేకుండా ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై గ్రామస్తులు సంబంధిత అధికారులను ప్రశ్నించగా సరైన సమాధానం రాకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పన్నుల పేరుతో వసూలైన డబ్బులు ఎక్కడికి వెళ్లాయి..? వాటిని అధికారిక ఖాతాల్లో ఎందుకు జమ చేయలేదు..? అనే ప్రశ్నలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ఇక ఈ అంశంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ నిధుల వ్యవహారంలో పారదర్శకత ఉండాలని, వసూలైన ప్రతి రూపాయి ఖాతాల్లో చూపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే గ్రామాభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారాలపై మరిన్ని అనుమానాలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నెక్కొండలో భారీ ఉచిత వైద్య శిబిరం



నెక్కొండ, మార్చి 09 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం నెక్కొండ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులతో భారీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు. మండల వైద్యాధికారి డాక్టర్ రాహేల తన్వీర్, డాక్టర్ సుమన్ పర్యవేక్షణలో గైనకాలజీ, డెంటల్, పీడియాట్రిక్, ఆప్తాల్మిక్, ఆర్థోపెడిక్ నిపుణులు రోగులను పరీక్షించారు. మొత్తం 162 మందికి పరీక్షలు చేయగా, 44 మందికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీవో ఎన్‌సీడీ డాక్టర్ ఇక్తదార్ అహ్మద్ అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో ఎస్సై మహేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, వైద్యులు డి. స్వాతి, కె. సింధు, సింధూరి, కె. సాయి నందిని, రాజశేఖర్, జె. రసజ్ఞ పాల్గొన్నారు. అలాగే హెల్త్ సూపర్ వైజర్ వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ రవిచందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేష్, సిబ్బంది సరిత, రజిత, నాగలక్ష్మి, యాక లక్ష్మి, సరోజ, స్వప్న, అర్చన, బాబు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.50 వేల కోట్లు కేటాయించాలి

- స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలి
- తాటిపాముల వెంకట్ రాములు






హనుమకొండ మార్చి 09 (ప్రజా జ్యోతి) : దేశ జనాభాలో సుమారు 56 శాతం ఉన్న బహుజనులకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్ రాములు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1930 నుంచి ఇప్పటివరకు కులగణనలో బీసీల జనాభా లెక్క తేల్చ కపోవడంతో బహుజనులు అనేక రంగాల్లో అవకాశాలు కోల్పోయారని అన్నారు. దీంతో వారు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా వెనుకబడ్డారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు అవకాశాలు కల్పించి అభివృద్ధిలో బహుజనులను భాగ స్వాములను చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీ మరియు మైనారిటీ పిల్లలకు ఉచిత విద్య అందుబాటులోకి తేవాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకుడు మద్దెల ఎల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి నేదునూరి రాజమౌళి, సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, పొనుగోటి రామ్ గోపాల చారి, పూజారి అమృతయ్య, పూజారి నరేందర్, సుతారి అన్వేష్, సుతారి మహేష్, సుర పద్మ, కస్తూరి రజిత, మడికొండ శిరీష, వైనాల సుమలత, చామల రాణి, బోయ దీప, ఈదునీరు కళ్యాణి, శివరాత్రి నరసింహ రాజు, పల్లపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి




**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

హసన్ పర్తి,మార్చి-9(ప్రజాజ్యోతి) : వరంగల్, కరీంనగర్ ప్రధాన జాతీయ రహదారిలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో వరంగల్, కరీంనగర్ మార్గంలో ఉన్న హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు సమీపంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, సాగునీటి పారుదల, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి ప్రమాదకరంగా ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద చోటు చేసుకుంటున్నా రోడ్డు ప్రమాదాలు, జరుగుతున్న ప్రాణ నష్టం పై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత అధికారులకు తెలియజేయగా కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు విస్తరణకు ఉన్న అవకాశాలను ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ అక్కడికక్కడే సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణతో ప్రమాదాలు తగ్గుతాయి కాబట్టి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు, సాగునీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం గాలికే.. పర్యవేక్షణ ఎక్కడ..?







## గ్రామ సభలో మండిపడ్డ గ్రామస్థులు..

పర్వతగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో పంచాయతీ పరిధిలోని సంప్ల తండా అంగన్వాడి కేంద్రం నిర్వహణపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని అంగన్వాడి టీచర్ రజితపై మండిపడ్డారు. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, అంగన్వాడి టీచర్ రజిత ఒకరోజు వస్తే నాలుగు రోజులు కనిపించదని, కేంద్రం తలుపులు మూసి ఉండటం సాధారణంగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం, పాలు, గుడ్లు కూడా ఏ రోజు సరిగా అందడం లేదని గ్రామ సభలో ప్రశ్నించారు. ప్రభుత్వం చిన్నారుల పోషణ కోసం కేటాయిస్తున్న సరుకులు ఎక్కడికి పోతున్నాయో చెప్పాలని నిలదీశారు. ఇదిలా ఉంటే మండలంలో మొత్తం ముగ్గురు అంగన్వాడి సూపర్వైజర్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరోజు కూడా కేంద్రాన్ని తనిఖీ చేసిన పాపాన పోలేదని గ్రామస్థులు తీవ్రంగా మండిపడ్డారు. పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడి కేంద్రాలు అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్నాయని విమర్శించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ కోసం ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రం ఇలా నిర్లక్ష్యానికి గురవడం సిగ్గుచేటని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ సభలో డిమాండ్ చేశారు.

# కెనాల్‌లో వేలాది చనిపోయిన కోళ్లు పారేసిన దుండగులు..





- ఉట్టి తండాలో దుర్వాసనతో రైతుల ఆందోళన
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సర్పంచ్ గూగుల్‌లో కిషన్

పర్వతగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం ఉట్టి తండా సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలో గుర్తు తెలియని దుండగులు వేలాది చనిపోయిన కోళ్లను పడేసి వెళ్లడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కాల్వలో నీటి ప్రవాహం ఉండటంతో దాదాపు రెండు కిలోమీటర్ల మేర తండాలు, పొలాల పరిసరాల్లో భరించలేని దుర్వాసన వ్యాపించింది. దీంతో రైతులు, తండా వాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన రావడంతో అప్రమత్తమైన రైతులు, స్థానికులు విషయం ఏబీ తండా గ్రామ సర్పంచ్ గూగులోత్ కిషన్‌కు తెలియజేశారు. వెంటనే స్పందించిన సర్పంచ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కాల్వలో ఇరువైపులా పెద్ద మొత్తంలో చనిపోయిన కోళ్లు పడేసి ఉండటాన్ని గమనించి వెంటనే పర్వతగిరి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల సమాచారం మేరకు అక్య తండాకు చెందిన ఒక పౌల్ట్రీ ఫార్మ్ యజమాని దాదాపు 10 వేల చనిపోయిన కోళ్లను కాల్వలో పడేసినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సర్పంచ్ గూగులోత్ కిషన్ పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతులు మాత్రం కాల్వను వెంటనే శుభ్రం చేసి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# వివాహ రిసెప్షన్లో పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




రాయపర్తి మార్చి 9 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి అమ్మమ్మ అయిన గుండాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతోమరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు. అలాగే రాయపర్తి మండల కేంద్రంలో ముద్దేర బోయిన అఖిల్ పూజిత వివాహ రిసెప్షన్లో పాల్గొన్నారు. అనంతరం సోడెపు అరవింద్ అనూష రిసెప్షన్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మైస వెంకటేశం అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకునంట్టుడగా ఆయనను ఇంటి వద్ద పరామర్శించి మరో ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**చారిత్రక భద్రకాళి దేవాలయంలో సినీ నటుడు రచ్చ రవి రచించిన**

# పుస్తక ఆవిష్కరణ



హనుమకొండ మార్చి 09 (ప్రజాజ్యోతి) : చారిత్రక ప్రాధాన్యం గల భద్రకాళి దేవాలయంలో సోమవారం ప్రముఖ సినీ నటుడు రచ్చ రవి స్వయంగా రచించిన "నీ రుణం తీరేది ఎట్ల?" అనే పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు, ధర్మకర్తలు, భక్తుల సమక్షంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న, మోత్కూరి మయూరి రాము, ఆలయ అర్చకులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం రచ్చ రవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న రవి గారిని అమ్మవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం భక్తి భావంతో పాటు సాహిత్య రంగానికి కూడా ప్రాధాన్యం కల్పించిన వేడుకగా నిలిచింది. భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**– సర్పంచ్ దాడి వసంత**



దామెర (తక్కళ్లపహాడ్), మార్చి 09 (ప్రజాజ్యోతి) : గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరు సహకరించాలని తక్కళ్లపహాడ్ గ్రామ సర్పంచ్ దాడి వసంత తెలిపారు. సోమవారం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. సర్పంచ్ స్వయంగా చెత్త తొలగించి గ్రామంలోని పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు, చెట్ల పెంపకం, తాగు నీటి సంరక్షణ, పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాల్లో గ్రామస్థులు అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామం అభివృద్ధి చెందితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని, యువత, మహిళలు, రైతులు మరియు అన్ని వర్గాల ప్రజలు కలిసి పనిచేస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యతతో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావులతో కలిసి ప్రజల నుండి ఆశించినంతగా అర్జీలను స్వీకరించారు.ప్రజా వాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తు రాగా వాటిలో భూసమస్యలు17,ఇందిరమ్మ ఇండ్లు 03,పెన్షన్ 15,ఉద్యోగ కల్పన 02,ఇతర శాఖలకు సంబంధించిన 12ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వాటిని వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా స్థాయి అధికారులు, మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఇతరఅధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భీమ్ జ్యోతి వెలిగే వేళ...

## ప్రారంభోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేద్దాం! స్వేరో నాయకుడు కొండగడుపుల ఎల్లయ్య

తుంగతుర్తి, మార్చి 9,(ప్రజా జ్యోతి):



స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈనెల 15 న దంతాలపల్లి మండల కేంద్రంలో నిర్వహించ నున్న భీమ్ దీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని స్వేరో సూర్యాపేట జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం మరియు రాజ్యాంగ విలువలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యఅతిథిగా సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (ఐపీఎస్, వీఆర్ఎస్)పాల్గొననున్న ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు,యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భీమ్ దీక్ష ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడమే కాకుండా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ తో పాటు మహనీయుల ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి సమాజంలోని ప్రతి వర్గం నుంచి మద్దతు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డ్ కార్యాలయం ప్రారంభం

మోత్కూర్ మార్చి 9 (ప్రజాజ్యోతి):
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3, 4వ వార్డుల కొండగడప ప్రాంతంలో సోమవారం కార్యక్రమం





నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోత్కూర్ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమ నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేసి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కొండగడపలో ఏర్పాటు చేసిన వార్డ్ కార్యాలయాన్ని చైర్పర్సన్ స్వప్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు కొండా శోభ, సుల్తాన్ స్వామి, మున్సిపల్ కమిషనర్ సతీష్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ స్వప్న మాట్లాడుతూ, వార్డ్లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో మోత్కూర్ పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్పై అవగాహన

గరిడేపల్లి,మార్చి 09(ప్రజా జ్యోతి):
ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల,కళా శాలలో విద్యార్థులకు డ్రగ్స్,సైబర్ నేరాలు,షీ టీమ్స్,రోడ్డు ప్రమాదాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవా లని,సైబర్ మోసాలకు గురి కాకుండా బ్యాంక్ ఖాతా వివరాలు,ఏటీఎం



పిన్,ఓటీపీ వంటి సమాచారం ఇతరులకు ఇవ్వకూడదని సూచించారు. అనుమానాస్పద బ్లూ లింక్లను క్లిక్ చేయవద్దని తెలిపారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని, ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లల ను,మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.అనంతరం పోలీసు కళాబృందం సభ్యులు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి,వైస్ ప్రిన్సిపల్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ, కానిస్టేబుల్ రవీందర్,ప్ర శాంత్, హోంగార్డు మురళి చారి,శేఖర్, కళాబృందం ఇంచార్జి యల్లన్న, సభ్యులు గోపయ్య,చారి,కృష్ణ, గురులింగం,నాగార్జున,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశల పూత నేలరాలింది

## ఆందోళనలో మామిడి రైతు

తుంగతుర్తి, మార్చి 9,(ప్రజా జ్యోతి):
అకాల వాతావరణ మార్పుల ప్రభావంతో మామిడి తోటల్లో పూత భారీగా నేలరాలుతోంది. దీంతో మామిడి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆశతో పంటపై ఆధారప డిన రైతులకు ఈ పరిస్థితి తీవ్ర నష్టాలను మిగులుస్తోంది. పూత రాలిపోవడంతో దిగుబడి తగ్గిపో తుందనే భయంతో రైతులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు.మామిడి తోటలు ఈ సంవత్సరం జనవరి మాసం నుంచి పూత పూయడం ప్రారంభించి ఫిబ్రవరి నెల మొదటి వారం వరకే జోరుగా పూత పోయడంతో మామిడి రైతుల లో ఆనందాలు కనిపించాయి. కానీ ఫిబ్రవరి మాసం లో వచ్చిన దట్టమైన పొగ మంచు తోపాటు, తేమ నుంచి పురుగు, వివిధ రకాల తెగుళ్లు ఆశించి పూత మొత్తం రాలిపోవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఏ మామిడి తోటలో చూసిన పూత నల్లబడి నేల రాలుతోంది. ఎన్ని మందులు పిచికారి చేసిన పూతరాలడం మాత్రం ఆగడం లేదు. తుంగతుర్తి నియోజకవర్గం లో దాదాపు 4425 ఎకరాల్లో మామిడి



తోటలు సాగు చేస్తున్నారు. ఈసారి ఉగాది పచ్చడికి మామిడి కాయలు దొరకక పచ్చడి ఖరీదు కానుంది. ప్రతి వేసవిలో దొరికే మామిడి పండ్లు ఈసారికి అంత చౌకగా దొరకకపోతుం డొచ్చు.నియోజకవర్గంలోని నూతనకల్ ,తుంగతుర్తి మండలాల్లో ఎక్కువగా మామిడి తోటలు ఉన్నాయి. ఒక్కొక్క మామిడి రైతు ఇప్పటికే మూడు నుంచి ఐదు సార్లు మామిడి పూత నిలవడం కోసం వివిధ రకాల కెమికల్స్ ను స్ప్రే చేయడం జరిగింది. ఒక ఎకరానికి కెమికల్స్ స్ప్రే చేయడానికి ఒకసారి కి రూ .2500 నుంచి రూ.3000 రూపాయల వరకు ఖర్చు వస్తుంది. ఇలా అడుగు మందులు పురుగుమందులు లక్షల్లో ఖర్చులు పెట్టి మామిడి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్ని లక్షల ఖర్చుపెట్టిన మామిడి చెట్లపై మామిడి పిందెలు కనపడకపోవడంతో మామిడి రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పదు అనిపిస్తుంది.

**పూత అంతా రాలిపోయింది ,కేవలం ఆకులే కనిపిస్తు న్నాయి.**

కౌలు కట్టే పరిస్థితి లేదు. 70 ఎకరాల మామిడి తోటలను కౌలుకు తీసుకొని, లక్షల రూపాయల్లో అడుగు మందులు పురుగుమందులు



పిచికారి చేశాను. నెల రోజుల క్రితం పూత బాగా రావడంతో సంతోషించాను. కానీ ఫిబ్రవరి మాసంలో వాతావరణం మార్పులు, తేనెమంచి పురుగు కారణం చేత పూత మొత్తం నల్లబడి రాలిపోయింది. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాను. కౌలు కట్టే పరిస్థితి లేదు.

**గొట్టిపర్తి సుధాకర్. (కౌలు రైతు)**

**మామిడి చెట్లే నా జీవనాధారం**

పది ఎకరాలలో మామిడి తోట వేసి 25 సంవత్సరాలు అయింది.కానీ గతంలో ఈ విధంగా పూత రాలిపోవడం జరగలేదు. జోరుగా పూసిన



పూత మామిడి పూత మొత్తం మంచు కారణం చేత నేల రాలింది. మామిడి చెట్లే ఆధారంగా జీవనం సాగిస్తున్నాను. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

**పోతరాజు వీరయ్య మామిడి రైతు.**

# పుట్టిన ఊరుకు... చదివిన బడికి... సేవ చేయడం నా బాధ్యత

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

తుంగతుర్తి, మార్చి 9,(ప్రజా జ్యోతి):
తాను పుట్టి పెరిగిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని పాఠశాలకు పూర్వ విద్యార్థి కత్తు రోజు విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కత్తు రోజు కిరణ్ కుమార్ (వారి పిల్లలు వర్షిత్, విశ్రుత్) సహకారంతో వారి చేతుల మీదుగా విద్యార్థులకు పెన్లు, పెన్సిల్స్,బాక్సులు,




కిరణ్ కుమార్ తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా పరిధిలోని వెంపటి గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్యాడ్లు వంటి పరీక్షలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసినట్టు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా దాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ... తన ఎదుగుదలకు కారణమైన గ్రామం, పాఠశాలను ఎప్పటికీ మరవనని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నేను కూడా ఈ స్కూలు పూర్వ విద్యార్థినని, కష్టపడి చదివి ఈరోజు ఉన్నత స్థానంలో అన్న నేను ఎల్లప్పుడు పుట్టిన ఊరుకు, విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు ఇలాంటి సహాయ సహకార అవసర మన్న ముందు ఉంటానని తెలియజే శారు. 10వ తరగతి విద్యార్థులు 530 మార్కులు పైబడి సాధించిన వారికి పై చదువులకు రూ .10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజే స్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా పరీక్షల సమయంలో అవసరమైన సామాగ్రిని అందించి, విద్యార్థులను ప్రోత్సహించిన దాతకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యం. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పి.వీరమల్లు, జి.సుచిత,యం. సురేందర్ రావు, పి.ప్రేమ్ కుమార్, వి.బాలయ్య,టి. వెంకటేశ్వరరావు,యం. నర్సయ్య, యస్.పద్మ, జ్యోతి, ప్రశాంతి. పాల్గొన్నారు.

# కోదాడలో వెస్టేజ్ స్టోర్ ప్రారంభం

## నాణ్యమైన ఉత్పత్తులతోనే ఆరోగ్యం: కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, మార్చి 09 (ప్రజా జ్యోతి):
ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులు కోదాడ ప్రజలకు



అందుబాటులోకి రావడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కోమరబండ వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వెస్టేజ్ స్టోర్ ను డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్టోర్లోని వివిధ రకాల ఉత్పత్తులను పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయానికి సంబంధించిన నాణ్యమైన సేంద్రీయ ఉత్పత్తులు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు, నిత్యవసరాలు ఒకే చోట లభించడం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజ న క ర మ ని పేర్కొన్నారు. ప ట్ట ణ ప్రజలకు నాణ్యమైన మరియు హెల్త్ కేర్ ఉ త ్పత్తుల ను అందించడమే లక్ష్యంగా ఈ స్టోర్ ఏర్పాటు చేశామని, గుండె



ఆరోగ్యానికి తోడ్పడే కొలెస్ట్రాల్ రహిత వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని

నిర్వాహకులు ఆడెపు కృష్ణవేణి, మల్లికార్జున్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే, డీఎస్పీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్వరి లను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆడెపు కృష్ణవేణి, మల్లికార్జున్, ఆడెపు సైదులు టీం సభ్యులు ,రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, పేర బోయినగోపి, పిడమర్తి గాంధీ, మామిడి గోపి,పూర్ణ, శ్రీనివాసరావు, మామిడి వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపు వెంటనే ఉపసంహరించాలి: సిపిఎం

మోత్కూర్ మార్చి 9 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ దేశంలో సరిపడ చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతూనే గ్యాస్ ధరలను పెంచడం ద్వారా పేద ప్రజలపై భారాలు మోపడం అన్యాయమని, వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు




యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో వలిగొండ–తొర్రూర్ రోడ్డుపై గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గృహ అవసరాల గ్యాస్ సిలిండర్లపై రూ.60 పెంపు, వాణిజ్య గ్యాస్ సిలిండర్పై రూ.114.50 పెంపు చేయడం వినియోగదారులపై అదనపు భారం మోపుతుందని అన్నారు. ఉజ్వల పథకం లబ్ధిదారులను కూడా వదిలిపెట్టకుండా ధరలు పెంచడం క్రూరమైన నిర్ణయమని విమర్శించారు. పశ్చిమ ఆసియా వివాదాన్ని కారణంగా చూపుతూ గ్యాస్ ధరల పెంపును సమర్థించుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, దడిపల్లి నవనీత, మాధవి, కొంపల్లి రాజేశ్వరి, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన

## తహసిల్దార్, ఎంపీడీవో

నూతనకల్, మార్చి 09 (ప్రజా జ్యోతి):
గ్రామ సమగ్రాభివృద్ధిలో వార్డు సభ్యులు భాగస్వాములు కావాలని




తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునితలు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు దర్శనపెల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. గ్రామంలోని నర్సరీ ని పరిశీలించి మాట్లాడుతూ మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యద ర్శులుఉపసర్పంచులు వార్డు సభ్యులు ఉన్నారు.

## కోనాపూర్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు సర్టిఫికెట్ ఫోల్డర్‌లు పంపిణీ



**కమ్మర్‌పల్లి మార్చ్ 9,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ ఉన్నత పాఠశాల 10వతరగతి విద్యార్థులకు గ్రామ ఉప సర్పంచ్ మోర్తాడ్ ఉదయ్ ఎగ్జామ్ ప్యాడ్లు,ఫైల్ ఫోల్డర్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసీ తండా సర్పంచ్ లకావత్ సంతోష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నోళ్ల రెడ్డి , మహోదయ స్కూల్ కరస్పాండెంట్ మోర్తాడ్ ఉమేష్ ,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అంజయ్య ,సౌత్ కొరియా విశ్వ విద్యాలయం ఫిజిక్స్ ప్రొఫెసర్ శనిగరపు మల్లేష్, వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. వార్షిక పరీక్షలు రాయడానికి విద్యార్థులకు అవసరమైన ప్యాడ్‌లు, వివిధ రకాల సర్టిఫికెట్లు శాశ్వతంగా భద్రపరచుకొనేందుకు ఫోల్డర్ ఫైల్లు అందించినందుకు మోర్తాడ్ ఉదయ్ గారిని ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించడం జరిగింది.

## సమగ్ర శిక్ష సిబ్బంది నల్ల రిబ్బన్‌లతో నిరసన



**కమ్మర్ పల్లి మార్చ్ 9,ప్రజా జ్యోతి.** సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వేతనాలు చెల్లించడంతో పాటు గత సంవత్సరం 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కమ్మర్ పల్లి మండల కేంద్రంలో సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సి అర్ పి ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య మాట్లాడుతూ గతంలో పీసీసీ అధ్యక్షుడు ఇప్పటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మీ సమస్యలను చాయ్ తాగేలోపల పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగిందని ఈ హామీలను నెరవేర్చాలని సమ్మె సమయంలో చేసిన డిమాండ్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిష్కరిస్తారని హామీ ఇంత వరకు నేర వేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో నిర్వహించిన 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్మర్ పల్లి సమగ్ర శిక్ష సిబ్బంది నిరసన కార్యక్రమం లో సురేందర్, ప్రవీణ్ మెసెంజర్ రతన్ పాల్గొన్నారు.

### ఉప్లూర్ అంగన్ వాడిలో
## పిల్లలకు విద్య సామగ్రి పంపిణీ




**కమ్మర్‌పల్లి మార్చ్ 8,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో సురేష్ నగర్ అంగన్ వాడి కేంద్రంలో చౌట్ పల్లి ఎస్బిఐ బ్యాంక్ వారు అందచేసిన విద్య సామగ్రి బ్యాగ్,పలకలు పుస్తకాలు,పెన్సిల్,స్టిల్ ప్లేట్స్,వాటర్ బాటిల్స్, పిల్లలకు ఉపసర్పంచ్ తక్కురి ముత్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తక్కురి ముత్యం మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను పౌష్టిక ఆహారం అందించి పిల్లలను ,గర్భిణీలను ఆరోగ్యవంతంగా చూసుకోవసిన గురుతర బాధ్యత అంగన్ వాడి టీచర్లదే అని తెలిపారు, ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్వైజర్ గంగ హంస, వార్డ్ సభ్యులు సాదుల్లా ,న్యాయవాది సుంకరి విజయ్ కుమార్, నరేష్, అనిల్,ఏఎన్ఎం అరుణ ,అంగన్ వాడి టీచర్లు పద్మ ,శోభ,సరిత,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పదవ తరగతి
## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**నాగిరెడ్డి పేట్,మార్చి9(ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర ప్రధా కార్యదర్శి సాయిబాబా అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండంలోని తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న23 మంది విద్యార్థిని విద్యార్థులకు పెన్సిల్,స్కేల్,వాటర్ బాటిల్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానానికి చేరుకోని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,తాండూర్ గ్రామా సర్పంచ్ భూమా యాదాగౌడ్, ఉప సర్పంచ్ అభిషేక్,గ్రామా నాయకుడు పడమటి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లో ఏఎల్ఎంఎస్ సి మీటింగ్



**రామారెడ్డి మార్చ్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్వాడి పలు సెంటర్ లలో సోమవారం ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యుల తో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కమిటీ ప్రతినెల సర్పంచ్ అధ్యక్షతన, ఉప సర్పంచ్ వార్డు మెంబర్ ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులుగా సర్పంచ్, ఆశ వర్కర్, గర్భిణ మహిళ, ఏడు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లి, మూడు నుండి ఆరు సంవత్సరాల తల్లి,ఒక రిటైర్డ్ ఉద్యోగి,ఒక సైన్స్ టీచర్, కిశోర బాలిక, స్వయం సహాయక సభ్యులు ఒకరు లేదా ఇద్దరు, అంగన్వాడీ కార్యకర్త, ఆశా వర్కర్ ఆధ్వర్యంలో అదేవిధంగా ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి అధికార ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రతినెల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. పౌష్టికాహారం పంపిణీ పై అవగాహన కల్పించి, గర్భిణీ బాలింతలు ఆరోగ్యపరంగా ఉండేందుకు సలహాలు సూచనలు, చిన్నపిల్లలకి హైట్ వెయిట్ మెజర్మెంట్ చేయడం, బలహీనమైన పిల్లలకి



బలవర్ధకమైన పౌష్టికాహారం ప్రత్యేకంగా అందించడం లాంటిది కార్యక్రమాలను వివరిస్తారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, వార్డు మెంబర్ లు, ఓద్దే రాణి రవి, చింతకుంట భాస్కర్, జీరి గారి రాజు, అంగన్వాడీ టీచర్లు కమల, ఇందిరా, అనసూయ, శోభ, గలవ్వ,గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా కోడిచెర్ల - సావెల్ రహదారి

- ప్రాణాలకు ప్రమాదంగా మారిన ప్రయాణం
- ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు
- వాహనదారులకు ప్రమాదకర ప్రయాణం
- వర్షాలు కురిస్తే గుంతల్లో నిలిచే నీరు
- తరచూ మరమ్మత్తులకు గురవుతున్న వాహనాలు
- వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రజల డిమాండ్






**మెండోరా: మార్చి/09 (ప్రజా జ్యోతి):** మెండోరా మండలంలోని కోడిచెర్ల -- సావెల్ గ్రామాలను కలిపే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రహదారి దయనీయ స్థితికి చేరింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, బస్సులు, కార్ల డ్రైవర్లు ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణం సాగిస్తున్నారు.కొన్ని చోట్ల రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్న ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రహదారిపై గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంటోంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ రహదారిపై ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి ద్వారా సమీప గ్రామాల ప్రజలు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలిస్తుంటారు. అయితే రోడ్డు దెబ్బతినడంతో వాహనాలు తరచూ చెడిపోవడం, మరమ్మత్తుల ఖర్చు పెరగడం వల్ల ఆర్థిక భారం పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోడిచెర్ల -- సావెల్ రహదారిని వెంటనే మరమ్మత్తులు చేసి వాహనదారుల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. వాహనదారుల ఆవేదన "రోజూ ఈ రహదారిపై ప్రయాణం చేయడం చాలా కష్టంగా మారింది. గుంతలు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలి."

## నల్ల బ్యాడ్జీలతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

**కామారెడ్డి, రూరల్ మార్చి 9 (ప్రజా జ్యోతి):** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి మండలంలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి తమ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్య వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) వద్ద ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిశ్శబ్ద నిరసన తెలుపుతూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఆర్‌పీ జిల్లా అధ్యక్షులు బోడ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత శ్రమ దోపిడీకి గురవుతున్న ఉద్యోగులు సమగ్ర శిక్షా, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులేనని అన్నారు. విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ తగిన వేతనాలు, భద్రతా హామీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమగ్ర శిక్షా, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేస్కేల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు సేవా భద్రత కల్పించడంతో పాటు సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉంటే ముందుగా ఈ ఉద్యోగుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ జిల్లా అధ్యక్షులు బోడ రాము యాదవ్, ఎంఐఎస్ మాధవి, చిరంజీవి, కాళిదాస్, కవిత, సారిక, శంకర్, వెంకటయ్య తదితర సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.



### ప్రజాపాలనలో
## ప్రాథమిక వైద్య ఆరోగ్య శిబిరం: సీహెచ్ఓ




**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 09(ప్రజా జ్యోతి)** బీర్కూరు మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బీర్కూర్ నందు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరం లో 229 మందికి చికిత్స లు చేసి మందులు పంపిణి చేయడం జరిగింది. చికిత్స అనంతరం 25 పెసెంట్లకు బాన్స్వాడ, కామారెడ్డి,నిజామాబాదు ఆసుపత్రులు కు రెఫర్ చేయడం జరిగింది.39 పేషెంట్స్ కు ల్యాబ్ టెస్టులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ అరి గే ధర్మతేజ, ఉప సర్పంచ్ పరమేష్ పంతులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ ఇండెంట్ శ్రీలేఖ, సిహెచ్ రవీందర్ గైనకాలజీ ఆర్తోపెడిక్ తదితర సంబంధించిన డాక్టర్లు పాల్గొన్నారు.

### ఢిల్లీకి బయలు దేరిన ఎక్స్
## ఎంపిటిసి పెద్ద పట్లోల్ల శ్రావణి దేవేందర్ రెడ్డి



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 09 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ మండలములోని బోర్లం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్ద పట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి సోమవారం ఉదయం 10గంటలకు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి ఢిల్లీకి తెలంగాణా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి (సోదరీమని) శ్రీకాంత్ రెడ్డితో కలిసి న్యూఢిల్లీ బయలుదేరారు ఆనంతరం న్యూఢిల్లీలోని (కేంద్ర మంత్రి సహకారంతో ) ఒక ప్రముఖ సుప్రీంకోర్టు లాయర్ ని కలసి తమయొక్క కుటుంబ సభ్యుల కేసుల గురించి సుదీర్ఘంగా చర్చించి రెండు రోజులు అక్కడే బస చేసి న్యూఢిల్లీలోని చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శిస్తారాన్నారు. తన యొక్క గమ్యం సురక్షితంగా చేరుకొని విజయకాంక్షతో తిరిగి రావాలని దేవేందర్ రెడ్డి తెలిపారు.

### వ్యవసాయ, ఉద్యాన,
## పట్టుపరిశ్రమ పథకాలపై అవగాహన సదస్సు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 9** బీబీపేట మండలంలోని యాడారం రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ సౌజన్యంతో రైతులకు వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ పథకాల పైన మరియు ఆయిల్ ఫామ్ పంట పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పట్టు పరిశ్రమ పైన కూడా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి డి హెచ్ ఎస్ ఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి, ఉద్యాన శాఖ అధికారి హెచ్ ఓ సంతోషిని, ఏ ఈ ఓ భూపాల్, సంతోష్, రాజేష్, సెరికల్చర్ టి ఏ నాగేందర్, హిందుస్థాన్ యూని లివర్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,
## పెన్నులు, పెన్సిల్ పంపిణి



**కమ్మర్‌పల్లి మార్చ్ 9,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతు 10,వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు ఎగ్జామ్ కు సంబంధించినటువంటి మెటీరియల్ ను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బెజ్జరపు రాకేష్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, దుర్శనం సందీప్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బట్టల హేమంత్, ప్రధానోపాధ్యాయులు, మధుపాల్, రుద్ర సేన యూత్ వారి చేతుల మీదిగ విద్యార్థుల కు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### రోడ్డు పక్కన గుంత
## వాహనదారులకు చింత..?




**డోంగ్లి మండలం ఝతీఎష్త్ర 09 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామం నుంచి మద్నూర్ వెళ్లే రహదారి పక్కన ఎస్సీ కమిటీ హాల్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి కావడంతో భారీగా గుంత ఏర్పడింది, రహదారి పై తరుచూ పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు,ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గురై అవకాశం ఉందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,దీని పై సంబంధిత అధికారులు స్పందించి గుంతను పొడిచేయాలని వాహనదారులు గ్రామ ప్రజలు కోరుతున్నారు,

# జల 'కళ'.. పుష్కలంగా కాళేశ్వర 'గంగ'!

– కాళేశ్వరం కాలువాలో జలసవ్వడి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ఒకవైపు మండే ఎండలు.. మరోవైపు అద్దంలా మెరిసిపోయే స్వచ్ఛమైన జలాలు! సోమవారం నర్సాపూర్ మండలంలోని మహమ్మదాబాద్ శివారులో కాళేశ్వరం ప్యాకేజీ–19 కాలువ ఇప్పుడు సరికొత్త జలకళను సంతరించుకుంది. కాలువ నిండా పుష్కలంగా చేరిన నీరు, ఏమాత్రం మాలిన్యం లేకుండా తేటగా కనిపిస్తుండటం విశేషం. చూస్తుంటే అది కాలువలా కాకుండా, ఆకాశమే నేలకు దిగివచ్చిందా అన్నట్లుగా నీలి రంగులో మెరిసిపోతోంది.

**అద్దంలాంటి నీరు.. అబ్బురపరుస్తున్న దృశ్యం!**

సాధారణంగా కాలువల్లో నీరు కాస్త మట్టి రంగులో ఉండటం సహజం. కానీ, ఇక్కడి నీరు మాత్రం ఊత కొలనులోని నీటి మాదిరిగా అత్యంత శుభ్రంగా ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. కాలువ అడుగు భాగం కూడా కనిపిస్తుందా అన్నంత స్వచ్ఛంగా ఉండటం అటుగా వెళ్లే బాటసారులు తమ వాహనాలను నిలిపి ఈ జలసవ్వడిని తిలకిస్తున్నారు. ఆ నీటి స్వచ్ఛతకు ముగ్ధులైన కొందరు యువకులు ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఎడారిలాంటి ప్రాంతంలో సాగరం పుట్టుకొచ్చిందా అన్న చందంగా ప్యాకేజీ–19 కాలువ జలకళతో తొణికిసలాడుతోంది. కాలువ గట్టు వెంట నిలబడి చూస్తే చల్లని గాలి, స్వచ్ఛమైన నీరు మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని స్థానిక రైతులు చెప్పసాగారు.

### పాఠశాల శుభ్రతకు

# సేవలందిస్తున్న మహిళలకు ఘన సత్కారం

– ప్రధానోపాధ్యాయులు సాంబయ్య




**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 09** వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ సిబ్బంది హాలిమ, శకుంతల, రేణుకలకు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రతను కాపాడడంలో స్కావెంజర్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలు అమూల్యమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, విజయ్ మోహన్, ఖదీర్, రాము, వెంకట్ రెడ్డి, ధనరాజ్, మహిళా ఉపాధ్యాయులు అర్చన, నవనీత, అమూల్య, శైలజ, వాణిశ్రీ, జయసుధ, పద్మజ, రేణుక, రాధిక, సిఆర్పి రాజు, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సహాయం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 9:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తనుజ తండా గ్రామానికి చెందిన పాత్లోత్ సంతోష్ ఇంటికి జరిగిన అగ్నిప్రమాదంలో ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సంతోష్ తన భార్య, ఇద్దరు కుమారులతో జీవనం సాగిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి ముందుకు వచ్చి రెండు నెలలకు సరిపడా బియ్యం, నూనె, దుప్పట్లు తదితర నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు అనిల్ మాట్లాడుతూ హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ అనాథ విద్యార్థులకు విద్యా సహాయం అందించడంతో పాటు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు కూడా సహాయం చేస్తామని తెలిపారు. అవసరమైన వారికి ఎప్పుడైనా తోడుగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### రంజాన్ మాసం వేళ

# పండ్ల ధరలు పెరగడంతో ఆవేదన





**రాయికోడ్ మార్చి 09 (ప్రజా జ్యోతి)** మండలంలో రంజాన్ మాసం సందర్భంగా పండ్లకు భారీగా డిమాండ్ పెరిగింది. అయితే మార్కెట్‌లో పండ్ల ధరలు ఎక్కువగా ఉండడంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేకపోతున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంజాన్ మాసంలో ఉపవాసం ముగిసిన తర్వాత ఇఫ్తార్ సమయంలో ఖర్జూరం, అరటిపండ్లు, ద్రాక్ష, సపోటా, పుచ్చకాయ వంటి పండ్ల వినియోగం ఎక్కువగా వినియోగిస్తారని, అందువల్ల ఈ కాలంలో పండ్లకు గిరాకీ పెరుగుతుందని వ్యాపారులు తెలిపారు. కానీ ఈసారి హోల్‌సేల్ మార్కెట్‌లలోనే ధరలు అధికంగా ఉండటంతో తాము కూడా ఎక్కువ ధరలకు అమ్మకాలు చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో పండ్లు కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులు ధరలు చూసి వెనక్కి వెళ్లిపోతున్నారని, అమ్మకాలు ఆశించినంతగా జరగడం లేదని వ్యాపారులు పేర్కొన్నారు.

# అడుగు నీది.. ఆసరా నాది

– ఉత్సాహంగా తండ్రి కొడుకు ఆటపాటా



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** అడుగు తడబడినా.. ఆసరా ఇచ్చే చేయి ఒకటి పక్కన ఉంటే ఆ ధైర్యమే వేరు. లోకం దృష్టిలో అది ఒక చిన్న ప్రహరీ గోడ.. కానీ ఆ బాలుడికి మాత్రం అది ఒక సాహస యాత్ర. మేడ్చల్ జిల్లాకు చెందిన ఒక వ్యక్తి తన భార్యకు నర్సాపూర్‌లో పరీక్ష ఉండటంతో తన కుమారుడిని వెంటబెట్టుకుని వచ్చారు. పరీక్ష పూర్తయ్యే వరకు వేచి చూసే క్రమంలో, స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోని చిన్నపాటి ప్రహరీ గోడపై తన కుమారుడిని నడిపిస్తూ అల్లారుముద్దుగా ఆడించారు. తండ్రి చేయి అందిస్తుండటంతో ఆ చిన్నారి ఏమాత్రం భయం లేకుండా, ఎంతో ఉత్సాహంగా ఆ గోడపై అడుగులు వేశాడు. "నాన్న ఉన్నాడు.. నాకేం కాదు" అన్న ధీమా ఆ బాలుడి నడకలో కనిపిస్తుండగా, "నీ వెంటే నేనున్నా" అన్న భరోసా ఆ తండ్రి చూపుల్లో కనిపించింది. అటుగా వచ్చిన పలువురు ఈ దృశ్యాన్ని చూసి తండ్రే కొండంత అండ' అంటూ మురిసిపోయారు. ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ఈ తండ్రీకొడుకుల అపురూప దృశ్యం అందరినీ ఆకట్టుకుంది.

# ప్రతి రైతు పొలం వద్దకు అధికారి ప్రత్యక్షంగా వెళ్లాలి

– ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు – జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్







**కొల్చారం ( ప్రజాజ్యోతి )09 మార్చి:** రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే పంట వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మే 10 వ తేదీ లోపు అన్ని పంటల నమోదుకు చివరి తేదన్నారు. సోమవారం కొల్చారం మండలం అప్పాజీ పల్లిలో పంట నమోదు యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల నమోదుకు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయిలో ప్రయివేట్ సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంట సర్వే కి శ్రీకారం చుట్టింది. జియో–రిఫరెన్స్ చేయబడిన కాడాస్ట్రల్ మ్యాప్లు వున్న గ్రామాలలో ప్రయివేట్ సర్వేయర్లు కేంద్ర ప్రభుత్వం యాప్ లో పంట నమోదు చేస్తారు. కాడాస్ట్రల్ మ్యాప్ అందుబాటులో లేని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ యాప్ ) లో పంట నమోదు చేస్తారు అన్నారు. ప్రతి రైతు పొలం వద్దకు (వాలంటీర్) అధికారి ప్రత్యక్షంగా వెళ్లి ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు అప్లోడ్ చేసేందుకు క్రాప్ బుకింగ్ పేరుతో మొబైల్ యాప్ తీసుకువచ్చిందన్నారు. పంట నమోదు వివరాలను మొబైల్ యాప్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రైతులు ఏపంట వేశారు? వాటికి ఏమైనా తెగుళ్లున్నాయా? అనేది గుర్తించి తీసిన ఫోటోను అక్కణ్నుంచే యాప్లో అప్లోడ్ చేస్తున్నట్లు వివరించారు. జియో ట్యాగింగ్ ద్వారా ఆ సర్వే నంబరు పొలం నుంచే అప్లోడ్ చేశారా? లేదా అనేది వ్యవసాయశాఖ గుర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో 2,85,774 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 39827 ఎకరాలు నమోదు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాదికారి దేవుకుమార్, సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్, ఉప సర్పంచ్ మల్లేశం, ఎట శ్వేత, ఏఈఓ లు ఉన్నారు.

# బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలి





**సిద్ధిపేట , మార్చి 09 , (ప్రజా జ్యోతి):** పార్కులు మరియు బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణాన్ని సంరక్షించడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ కార్యక్రమం కింద సిద్దిపేట పట్టణంలోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాల్లో విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైత్రివనం పార్కులో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ స్వయంగా చీపురు పట్టి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. పార్కులో పేరుకుపోయిన ఎండుటాకులను కుప్పగా ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు, అక్కడక్కడ పెరిగిన పిచ్చి గడ్డి మరియు చీడ మొక్కలను తొలగించారు. అనంతరం మైత్రివనం పట్టణ ప్రకృతి వనంలో కూడా ఎండిపోయిన మొక్కలు, పిచ్చి గడ్డి తొలగించే పనులు చేపట్టారు. పార్కులో సేకరించిన ఎండుటాకులను సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాలకు తరలించాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పార్కులు మరియు బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణాన్ని సంరక్షించడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ చెత్త తొలగించడం, ఆకులు ఊడ్చడం, చెత్త డబ్బాలను ఖాళీ చేయడం, పొదలను కత్తిరించడం వంటి పనులు నిత్యం నిర్వహిస్తున్నారని తెలిపారు. వారి కృషి వల్ల పార్కులు ప్రజలకు సురక్షితంగా, ఆహ్లాదకరంగా మారుతున్నాయన్నారు. పార్కులకు విశ్రాంతి కోసం వచ్చే ప్రజలు తినుబండారాలు, పానీయాలు తీసుకువచ్చినప్పుడు వాటి ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు, ఇతర వ్యర్థాలను మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త డబ్బాల్లోనే వేయాలని, ఎక్కడపడితే అక్కడ వేయకుండా పార్కుల పరిశుభ్రతను కాపాడాలని కమిషనర్ సూచించారు.

### మహిళలు ఏ పాత్రనైనా

# సామర్థవంతంగా నిర్వహించగలరు





**జహీరాబాద్, మార్చ్ 09(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని తుంకుంట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని మహిళలతో సమావేశం జరిపి తదనంతరశీ ఇంటికి ఒక తులసి మరియు వివిధ రకాల పూల మొక్కలను ఇచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినరు. జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మట్లాడుతూ రెండు రెక్కలూ బలంగా ఉంటేనే పక్షి ఎగరగలదు. అలాగే, మానవాళి ప్రగతి పథంలో నడవా లంటే స్త్రీలు–పురుషులు; సమాజానికి రెండు వైపులా సమానమైన శక్తిగా నిలబడాలి. సమభావన అన్నది ఇంటి నుండే ప్రారంభం కావాలి. సమాజ నిర్మాణంలో స్త్రీలు నిజమైన ఆర్కిటెక్ట్లు. తోటి వనితలను ప్రోత్సహించడం అండగా నిలవడం, వారి కాళ్లపై వారు నిల బడేందుకు సహకరించడం ఆలోచనాపరులైన మహిళలందరి కర్తవ్యం అన్నారు. ఈ కారీక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుజాత, చంద్రకళ, స్వప్న, సుజాత, ఈశ్వరమ్మ, మమత అంజలి, చంద్రమ్మ, లక్ష్మమ్మ, పవిత్ర, ఉమా తదితరులు పాల్గొన్నారు.

### ఈద్గా మైదాన్‌లో

# మౌలిక వసతులు కల్పించాలి



**సిద్ధిపేట , మార్చి 09 , (ప్రజాజ్యోతి):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా మైదాన్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సిద్ధిపేట తంజీముల్ మసీద్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ఉబేద్‌ఉర్ రెహమాన్ సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈద్గా మైదాన్ పరిసరాలను పూర్తిగా శుభ్రపరచి చెత్త, వ్యర్థాలు తొలగించడం, పరిశుభ్రతను కాపాడేందుకు శానిటైజేషన్, ప్రార్థనలకు వచ్చే వారి కోసం కోసం నేలను సరిచేసి చదును చేయడం, ప్రార్థనలు ముగిసిన అనంతరం ప్రాంగణం శుభ్రపరిచే విధంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని , నమాజ్ నిర్వహణ కోసం ఈద్గా మైదాన్‌లో పెండల్, మైక్ ఏర్పాట్లు చేయలని కోరారు.

### ప్రజాపాలన ప్రగతి

# ప్రణాళికను సమర్థంగా అమలు చేయాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట , మార్చి 09 , (ప్రజాజ్యోతి):** జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె ఈ మేరకు సూచనలు చేశారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు ప్రతిరోజు నిర్వహించి వాటి వివరాలను ఫోటోలతో సహా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ నెల 6 నుండి 15 వరకు నిర్వహిస్తున్న పరిశుభ్రత ,పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమాన్ని అన్ని శాఖల్లో అమలు చేసి కార్యాలయాలను శుభ్రంగా ఉంచడంతో పాటు పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలని సూచించారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం, విద్యాసంస్థలు మరియు సంక్షేమ హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టడం, డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించడం, తాగునీటి సరఫరా మరియు విద్యుత్ వ్యవస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేయడంతో పాటు 14––15 ఏళ్ల పిల్లలకు ప్రభుత్వ ఆస్పత్రులు , సీహెచ్‌సీలలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న మున్సిపల్ కమిషనర్లు, వార్డు కౌన్సిలర్లు , సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో మిరుదొడ్డి విద్యార్థినుల ప్రతిభ

– కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు 8 గోల్డ్ మెడల్స్ సాధన







**మిరుదొడ్డి, మార్చి 9, (ప్రజా జ్యోతి):** జాతీయస్థాయి కరాటే పోటీల్లో మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. కిక్కర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని కంతేడాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మూడవ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో దేశంలోని పలు రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో భాగంగా మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొని ఎనిమిది గోల్డ్ మెడల్స్ సాధించి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారని తెలిపారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థినులుగా శ్రావణి, దివ్య, దీపిక, జెస్సికా, ప్రసన్న, నాయనశ్రీ, భానుశ్రీ, సంజనలను పేర్కొన్నారు. వీరి ప్రతిభ పాఠశాలకే కాకుండా మండలానికి కూడా గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను కిక్కర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి, ఛాంపియన్‌షిప్ కప్ మరియు మెమెంటో అందజేసి అభినందించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీసీడీఓ నర్మద, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్.ఓ స్వర్ణలత, పీటీ భాగ్యమ్మ, పాఠశాల సిబ్బంది, కరాటే మాస్టర్లు బురాని శ్రీకాంత్, సురేందర్, యువర్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఉపాధ్యక్షురాలు మారోజు నేహా అభినందించారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన రైతులకు సబ్సిడీపై పరికరాలు
- ఎమ్మెల్యే బీఎంఆర్





**తాండూరు మార్చ్ 9 ప్రజా జ్యోతి :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం రోజు మండలంలోని అంతారం రైతు వేదికలో జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తాండూరు నియోజకవర్గంలోని 108 మంది రైతుల(లబ్ధిదారుల)కు ప్రభుత్వం ద్వారా రాయితీ కల్పించి స్ప్రింక్లర్ యూనిట్‌లను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నీటిని సేద్యం చేసే స్పిన్నర్లు వాడకంతో తక్కువ నీళ్ళతో ఎక్కువ సాగు చేయవచ్చని చెప్పారు. హారోతను బట్టి ఆసక్తి కలిగిన రైతులు ముందుగానే స్ప్రింగ్లర్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జె లక్ష్మి, పలువురు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

– కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్



**శేరిలింగంపల్లి, మార్చ్ 09 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలోహఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై,హఫీజ్ పేట్ కార్యాలయం, ప్రజావాణిలో,వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్,హుడా కాలనీ విద్యా వాణి హై స్కూల్ వద్ద కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్,తక్కువ సైజ్ మట్టి పైపులతో వేస్తున్న సందర్బంగా,డ్రైనేజ్ లైన్ సిమెంట్ పైపులతో 2 ఫీట్ల సైజ్ డ్రైనేజ్ లైన్ వెయ్యాలి అని తెలపడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ జనప్రియ అపార్ట్ మెంట్ 5 వ ఫేస్, ఇంజనీర్ ఎంక్లేవ్,హఫీజ్ పేట్ విలేజ్,సాయి నగర్, యూత్ కాలనీలో వివిధ ప్రధాన కూడలి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి అని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో, బీజేపీ డివిజన్ కార్యదర్శి సుబ్బారావు,బీజేపీ నాయకులు హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 9(ప్రజా జ్యోతి) :** వివిధ ప్రాంతాల్లో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలు, వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి లక్ష్యంగా పరిగిలో 2కే రన్...







**పరిగి, మార్చి 09 (ప్రజాజ్యోతి) :** పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం 2కే రన్ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుండి కొడంగల్ చౌరస్తా వరకు ఈ రన్ నిర్వహించగా, పురపాలక చైర్‌పర్సన్ కడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు, కమిషనర్ వెంకటయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ, పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం లక్ష్యంగా "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యచరణ ప్రణాళిక)" ను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా, సమస్యల పరిష్కారానికి కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ 2కే రన్‌లో పట్టణంలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘ అధికారులు, పోలీసులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా

## త్వరగా పరిష్కరించాలి - కలెక్టర్ దీపక్ తివారి








**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 09 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 289 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యలతో వస్తారని, వారి దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తిగా అధ్యయనం చేసి, అవసరమైన విచారణ జరిపి నిర్ణీత కాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, అటవీ, వ్యవసాయ, గనుల శాఖలతో పాటు వివిధ శాఖల వద్ద ఉన్న పెండింగ్ దరఖాస్తులను వారంలోపు క్లియర్ చేసి, అందినవి – పరిష్కరించినవి – పెండింగ్ వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు రోజువారీ షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల ఫోటోలు, వివరాలను ప్రతిరోజూ జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్, రాజేశ్వరి, జడ్పి సీఈఓ సుదీర్, డీఆర్‌డీఏ శ్రీనివాస్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### తెలుగు బాలసాహిత్యానికి

## సేవలందిస్తున్న ఉపాధ్యాయులు ఉస్మాన్ అలీ









**పరిగి, మార్చి 09 (ప్రజాజ్యోతి) :** చిన్నారి బాలబాలికల గేయాలు, కథలు రచించే బాలసాహిత్య రచయిత ఉస్మాన్ అలీ ప్రస్తుతం వికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్ట కోడూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. మాతృభాష ఉర్దూ అయినప్పటికీ తెలుగు భాషపై ఉన్న అభిమానం కారణంగా చిన్నారుల కోసం అనేక గేయాలు, కథలు రచిస్తూ వస్తున్నారు. సందర్భానుసారంగా ఉగాది, దసరా, దీపావళి, కార్తీకమాసం, సంక్రాంతి వంటి పండుగలపై ఆయన అనేక గేయాలు రచించారు. అలాగే ఎస్సీఈఆర్టీ వారు ప్రత్యేకంగా ముద్రించిన లెర్నింగ్ పుస్తకాలలో దాదాపు 20 వరకు కథలు రచించారు. అదేవిధంగా "చిన్నారి బడి" అనే పుస్తకాన్ని స్వయంగా రచించి ప్రచురించారు. 2011--2012 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన బాలసాహిత్య పుస్తకాలలో సుమారు 50 వరకు కథలు, గేయాలు ఆయన రచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లాస్థాయిలో రచయితగా 2023 సంవత్సరంలో అప్పటి వికారాబాద్ ఎమ్మెల్యేగా వున్న మెతుకు ఆనంద్ తోపాటు వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవి చేతుల మీదుగా మెమొంటో శాలువాతో సన్మానించడం జరిగింది. బాలసాహిత్యంలో చేసిన సేవలకు గాను 2024 సంవత్సరంలో బహుజన సాహిత్య రచయితగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును అందుకున్నారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాం క్షలు తెలుపుతూ ఉస్మాన్ అలీ రచించిన గేయం..**

మహిళ... ఓ మహిళ : నీవు లేనిదే జననం లేదు.. గమనం లేదు. సృష్టివి నీవే... ఈ సృష్టికి మూలం నీవే.. మహిళా.... ఓ మహిళ... తల్లిగా మనకు జన్మనిచ్చావు, అక్కగా, చెల్లిగా, నీ ప్రేమను పంచినావు, భార్యగా నీ జీవితాన్ని ధారపోసి...ఇలా తల్లిగా, భార్యగా, కోడలిగా.... అలుపెరగని పోరాటం నీది .... మహిళా...ఓ మహిళ ఆప్యాయత పంచే హృదయం నీది ...ప్రతి ఇంట్లో వెలుగు నింపే శక్తివి నీవు... ప్రతి విజయం వెనక ధైర్యానివి నీవు. సాహసానికి మరో రూపం ...ప్రేమకి నిలువుటద్దానివి. మహిళా .... ఓ మహిళ. నీవు సాధించే ప్రతి విజయం మాకు ఆదర్శం .. మా విజయం వెనకా నీ ధైర్యం .. మాకు ఆదర్శం.. మహిళా ..ఓ మహిళ నీ ఆశలు ఆశయాలు నెరవేరాలని మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ... మహిళా శక్తికి నా వందనాలు. గేయ రచయిత... ఎండి ఉస్మాన్ అలీ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూర్.

## వికారాబాద్‌లో ఐటీఐలో షార్ట్‌టర్మ్ టెక్నికల్ కోర్సులకు దరఖాస్తులకు ఆహ్వానం



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 09 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్‌లోని ప్రభుత్వ ఐటీఐ ఏటీసీలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పలు షార్ట్‌టర్మ్ టెక్నికల్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్. నరేంద్రబాబు తెలి పారు. సి.ఎన్.సి లేత్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, సి.ఎన్.సి మిల్లింగ్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ అవగాహన కోర్సు, జూనియర్ రోబోట్ ఆపరేటర్--ప్రోగ్రామర్ (ఆర్క్ వెల్డింగ్), ఎలక్ట్రికల్ వెహికల్ బేసిక్ కోర్స్, క్యాడ్ 2డి--3డి ఫీచర్స్‌తో జూనియర్ ప్రోడక్ట్ డిజైనర్ వంటి కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించి ఉపాధి అవకాశాలను పెంపొందించు కోవచ్చని పేర్కొన్నారు. 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రభుత్వ ఏటీసీ ఐటీఐ వికారాబాద్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. అలాగే 9177472488, 9550112364 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులకు 7 బ్యాచ్‌లలో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.

## విజయ్ విహార్ కాలనీలో 20 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం





**అల్వాల్ మార్చ్ 09 (ప్రజాజ్యోతి) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని విజయ్ విహార్ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు డివిజన్ 190 & 191 ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ ప్రారంభం చేశారు. కాలనీ పూర్తిగా నివాసాలతో నిండిపోయిన నేపథ్యంలో ఈ రోడ్డు పనులు కాలనీ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఆయన తెలిపారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీలోని అన్ని రహదారులు పూర్తి అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ నివాసులతో ఆయన మాట్లాడి, పనుల పురోగతిని పరిశీలించారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాలనీలోని మహిళా నివాసితులను ప్రత్యేకంగా సన్మానించి, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చెరుకు నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆకిటి రాజిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, ప్రసాద్, సత్యనారాయణ, వేముల రమాదేవి, యాస్మిన్, మన్సూర్, రాజశేఖర్, ఉమా, మహేశ్వరి, భవాని, మంజుల, సుజిత, వాసవి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డు రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకటేష్, దేవా, వెంకట్ గౌడ్ తదితరులు కూడా హాజరయ్యారు.

## దుండిగల్ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 9(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని దుండిగల్లో గల శ్రీశ్రీశ్రీ గొల్ల కెతమ్మ బలిజ మేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్య అతిథిగా లిమాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ మల్లికార్జున స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మల్లి కార్జున స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలంర్రూ సంతోషంగా ఉండాలని ఆకాం క్షించారు. అనంతరం అర్చ కులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి ప్రేమ్, ఉదయ్, మరియ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## భౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు, మహిళా ఉద్యోగులకు సన్మానం




**కుత్బుల్లాపూర్ మార్చ్ 9(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీనివాస్ రెడ్డి-శ్వేత దంప తులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశా లలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు మరియు గ్రామంలో ప్రభుత్వ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది కేవలం ఒకరోజు జరుపుకునే వేడుక మాత్రమే కాకుండా మహిళలను ప్రతి రోజు గౌరవించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని, మహిళల భాగస్వామ్యం లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. సమాజంలోని అన్ని రంగాల్లో మహిళలు మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. అలాగే త్వరలో జరగనున్న పదవ తరగతి బోర్డు పరీక్షలు రాయ బోతున్న విద్యార్థులు, విద్యార్థినులకు తమ శుభాకాంక్షలు తెలియజేసి వారు మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రభావతి గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పాన్ ఐఐటి హైదరాబాద్ సమ్మిట్ 2026లో

## సాంకేతికం పాలన పరిశ్రమ

- జాతీయ నాయకులు ఒకే వేదికపై 500 మందికి పైగా పాల్గొన్నారు
- దేశాన్ని బలోపేతం చేసేందుకు దాన్ని వినియోగించాలి: ఈటల రాజేందర్, ఎంపీ



**శేరిలింగంపల్లి,మార్చి 09 (ప్రజాజ్యోతి):** సాంకేతికం, పాలన, పరిశ్రమ రంగాల జాతీయ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన పాన్ ఐఐటి హైదరాబాద్ సమ్మిట్ 2026 ఆదివారం నగరంలోని మాధాపూర్‌లోని ది వెస్టిన్ హోటల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ పూర్తి రోజు జరిగిన శిఖరాగ్ర సమావేశంలో 250 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.ఐదు లక్షలకుపైగా ఐఐటీ పూర్వ విద్యార్థులను ప్రాతినిధ్యం వహిస్తున్న పాన్ ఐఐటి అలుమ్ని ఇండియా ఈ సమ్మిట్‌ను నిర్వహించింది.ఈటల రాజేందర్,లోక్‌సభ సభ్యుడు,సమ్మిట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఐఐటీ వ్యవస్థ దేశవ్యాప్తంగా ఉన్నత ప్రమాణాల శాస్త్ర, సాంకేతిక విద్యను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఎకోసిస్టమ్‌లోని భాగస్వాములు పరిశోధన--అభివృద్ధి సంస్థల మధ్య సహకారం పెరిగితే ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు.భారత శాస్త్ర, సాంకేతిక ప్రతిభకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని,ముఖ్యంగా అమెరికా సంయుక్త రాష్ట్రాల సాంకేతిక అభివృద్ధిలో భారతీయుల పాత్ర విశేషమని ఆయన చెప్పారు. అయితే అదే దేశం కొన్ని రంగాల్లో ఇతర దేశాలపై ఆధిపత్యం ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. సమ్మిట్‌లో పాల్గొన్న ఐఐటీ ప్రతిభావంతులను ఉద్దేశించి ఆయన ప్రశ్నిస్తూ,అదే ప్రతిభను, శక్తిని మన దేశాన్ని మరింత బలపరచడానికి ఎందుకు వినియోగించకూడదు?" అన్నారు.తన సందేశాన్ని పునరుద్ఘాటిస్తూ ఆయన, భారత శాస్త్ర,సాంకేతిక ప్రతిభకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందిమన దేశాన్ని బలోపేతం చేసేందుకు దాన్ని వినియోగించాలి అని అన్నారు. అలాగే నాశనం కోసం కాకుండా నిర్మాణం, అభివృద్ధి కోసం సాంకేతికతను ఉపయోగించాలి అని యువతకు పిలుపునిచ్చారు.భారతదేశంలో ఆరోగ్య సంరక్షణలో మార్పులు అనే అంశంపై మాట్లాడిన సునీల్ కుమార్ బర్న్వాల్, ఐఏఎస్,సీఈఓ, నేషనల్ హెల్త్ అథారిటీ, కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ,విభజిత ఆరోగ్య వ్యవస్థల వల్ల ఏర్పడుతున్న సమస్యలను వివరించారు. ఒకే పౌరుడికి అనేక ఆరోగ్య గుర్తింపులు ఉండటం, వ్యవస్థల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పేషెంట్లు ఎక్కువగా స్వంత ఖర్చుతో వైద్య సేవలను పొందాల్సి వస్తోందని తెలిపారు.భారత ఆరోగ్య వ్యవస్థ ప్రస్తుతం గొప్ప మార్పును అనుభవిస్తోందని ఆయన చెప్పారు.విభజిత ఆరోగ్య వ్యవస్థ నుంచి మేం ఇప్పుడు తెలివైన,సమర్థవంతమైన ఆరోగ్య వ్యవస్థ వైపు పయనిస్తున్నాం అని అన్నారు.ఇండియా స్టాక్ ద్వారా డిజిటల్ ఐడెంటిటీ, రియల్ టైమ్ చెల్లింపులు మరియు సమ్మతి ఆధారిత డేటా పంచుకోవడం వంటి మూడు ప్రధాన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యవస్థలను అమలు చేసిన మొదటి దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి:న్యాయమూర్తి ఎస్.రవికుమార్

గద్వాల మార్చి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ కాదగిన వీలైనన్ని ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని మొదటి అదనపు ప్రధాన న్యాయమూర్తి ఎస్.రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్







నిర్వహణపై పోలీసు అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయం చేసి క్రిమినల్ కేసుల రాజీపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు.అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా పోలీసులు చొరవ తీసుకోవాలని ఆయన తెలిపారు.రాజీ మార్గమే రాజమార్గమని,కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం,డబ్బు వృథా చేసుకోకుండా రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి టి.లక్ష్మి , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.వి.హెచ్.పూజిత,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ఉదయ నాయక్,అడిషనల్ ఎస్పీ శంకర్,ఏపీపీ భవాని,వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా టీ20 వరల్డ్ కప్ విజయోత్సవాలు

కరీంనగర్ బ్యూరో, మార్చి 9 (ప్రజాజ్యోతి ) టీమ్ ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలవడం చారిత్రాత్మక ఘట్టమని, క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని





అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో టీమిండియా టీ20 వరల్డ్ కప్ విజయం సందర్భంగా సోమవారం విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. నరేందర్ రెడ్డి మాట్లాడారు.టీమ్ ఇండియా సమిష్టి కృషితో వరల్డ్ కప్‌ను సాధించిందని ఆయన తెలిపారు. న్యూజిలాండ్‌పై జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 96 పరుగుల తేడాతో విజయం సాధించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.టీమ్ ఇండియా విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులు సంబరాలు జరుపుకుని కేరింతలతో భారత జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఛాంపియన్‌షిప్‌లను గెలిచి దేశానికి గౌరవం తీసుకురావాలని విద్యార్థులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న శ్రీరామనవమి మహా శోభాయాత్ర

### పదివేల మందితో నిర్వహణకు ఏర్పాట్లు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 09: శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 27న పట్టణంలో మహా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్ తెలిపారు. శోభాయాత్ర పోస్టర్లను సోమవారం పట్టణ ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి శోభాయాత్రకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈసారి భారీగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సుమారు పదివేల మంది



హిందువులతో కాషాయసంద్రాన్ని తలపించేలా మహా శోభాయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శ్రీలింగేశ్వర ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణమహారాజ్, హిందూ శివంగి, సినీనటి కరాటే కళ్యాణి కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కంచరబావి హనుమాన్ దేవాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన హిందువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బాలకిషన్ జకోటియ, బండారి సురేష్, మంచాల వరప్రసాద్, పోలు శ్రీనివాస్, మంద భాస్కర్ యాదవ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, సొన్నాయిటంకం సురేష్, బీజేపీ నాయకులు పల్లె సదానందం, పోల్సాని సంపత్, పంపాటి సురేష్, దేవీ శంకర్, హిందూవాహిని పట్టణ అధ్యక్షుడు పూసల శ్యాంసుందర్, పసులేటి వెంకటసాయి, కల్లెపల్లి క్రాంతి, గుడికందుల పవన్, ఉప్పల రోహిత్, శేఖర్, పడాల మంజునాథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశల వారిగా సమస్యలను పరిష్కరిస్తాం

కరీంనగర్ బ్యూరో, మార్చి 9( ప్రజాజ్యోతి ) దశల వారిగా ప్రజల సమస్యలన్ని పరిష్కరిస్తామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పలు డివిజన్ లలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు. నగరంలోని 13 వ డివిజన్ మార్కండేయ నగర్ కాలనీలో కార్పొరేటర్ తెల్ల లక్ష్మీ రమేష్ తో కలిసి 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. డివిజన్ లో పారిశుధ్య పనులు చేపట్టిస్థానిక ప్రజలు దృష్టికి తెచ్చిన పలు డ్రైనేజీ సమస్యలను తనిఖీ చేసి పరిశీలించారు. 14 వ డివిజన్ చింతకుంట రాజీవ్ స్వగృహా కాలనీలో సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, అధికారులు, సిబ్బంది తో కలిసి పారిశుధ్య పనులు ప్రారంభించి పరిశుభ్రత పనులు నిర్వహించారు. కాలనీలో పలు పారిశుధ్య సమస్యలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం 5 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణం అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. 15 వ డివిజన్ చింతకుంట ప్రాంతంలోని గణేష్ నగర్ని కాలనీలో కార్పొరేటర్ విప్పల సాయి జ్యోతి తో కలిసి 5 లక్షల నిధులతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. 16 వ డివిజన్ మల్కపూర్ లో కార్పొరేటర్ కాంతాల జగన్ రెడ్డితో కలిసి 5 లక్షల నిధులతో డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేశారు. 17 వ డివిజన్ పరిదిలోని కొత్తపల్లి ప్రాంతంలో కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్ తో కలిసి 5 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణం అభివృద్ధి పనులకు, 18 వ డివిజన్ కొత్తపల్లి



లో కార్పొరేటర్ వాసాల రమేష్ తో కలిసి మరో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. సంబంధిత డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి... పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. డివిజన్లలో కార్మికులు, యంత్రాల సహాయంతో ఖాళీ స్థలాలు, పరిసరాలను శుభ్రం చేశారు. డ్రైనేజీ ల్లో పేరుకు పోయిన సిల్టు, రోడ్లు, డ్రైనేజీ ల వెంబడి కలుపు మొక్కలను తొలగించారు. డివిజన్ల లో పలు డ్రైనేజీ, రోడ్ల సమస్యలను తనిఖీ చేసి పరిశీలించి... పలు సమస్యల పై ప్రజలు అందించిన వినతి పత్రాలను స్వీకరించారు. డివిజన్ ప్రజలు మేయర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ లో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల దృష్టికి తెచ్చిన సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని తెలిపారు. విలీన గ్రామాల డివిజన్ల ను ప్రాధాన్యత గా తీస్కోని అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీస్కుంటామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి రోజు 5 డివిజన్లు పర్యటించిపారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన పపరిసరాలను, ఖాళీ స్థలాలను, డ్రైనేజీ లను శుభ్రం చేస్తూ త్రాగు నీటి ఇబ్బందులు తొలగిస్తామని తెలిపారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్యలు పరిష్కరించమే సమ్మర్ ఆక్షన్ ప్లాన్ రూపొందించామని ప్రణాళిక ప్రకారం డివిజన్ల లో తాగు నీటి సమస్యలు తీర్చేలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అంతే కాకుండా వీది దీపాలు లేని చోట కొత్తగా పోల్స్ ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి



ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు భాగ స్వాములు కావాలని మన చుట్ట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చుట్ట పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా జీవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గాజ రమ శివరాం, ఈఈ సంజీవ్ కుమార్, డీఈలు ఓం ప్రకాష్, శ్రీనివాస్, ఎంహెచో సుమన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సోలార్ ప్యానల్స్ ఏర్పాటు ద్వారా గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా

### పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రధాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి 09:- పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం ప్రాంగణంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రధాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ రెడ్కో) ఆధ్వర్యంలో ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై విశిష్ట ప్రచారం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కార్బన్ ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ పథకం పై విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని





కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 10 మంది లబ్ధిదారులు తమ ఇంటి రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మూడు కిలో వాట్ల సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 78,000 సబ్సిడీ అందిస్తుందని, ప్రతి నెల దాదాపు 2000 రూపాయల వరకు విద్యుత్ బిల్లు ఆదా చేయవచ్చని తెలిపారు. సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పర్యావరణ హితమని మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని



సూచించారు. పీఎం సూర్య పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్ఈ వి. గంగాధర్, డీ.ఈ రాజ బ్రహ్మయ్య చారి, రెడ్ కో జిల్లా మేనేజర్ డి. మనోహర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టోరీకి తగ్గట్టుగా కార్టూన్ రూపొందించి న్యూస్ పబ్లిష్ చేయగలరు

### పదో తరగతి పరీక్షలకు 'పెద్దపల్లి' సన్నద్ధం!

### ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 16 వరకు వార్షిక పరీక్షలు

### జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాలు.. 7,495 మంది విద్యార్థులు

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మార్చి 9: పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే వార్షిక పరీక్షలకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ ఏడాది ఎలాగైనా జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి ఐదు స్థానాల్లో నిలపాలనే పట్టుదలతో విద్యాశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి జె. శారద పరీక్షల నిర్వహణ తీరుపై ప్రత్యేక వివరాలను వెల్లడించారు. 41 కేంద్రాలు.. 7,495 మంది విద్యార్థులు ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 7,495 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 3,708 మంది బాలురు, 3,787 మంది బాలికలు ఉన్నారు. వీరి కోసం జిల్లాలో మొత్తం 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతేడాది జిల్లా 80 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 5వ స్థానంలో నిలిచింది. ఈసారి ఆ రికార్డును అధిగమించి టాప్-5లో సుస్థిర స్థానం సంపాదించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఒకే పేపర్.. మారిన సమయం గతంలో



మాదిరిగా రెండు ప్రశ్నపత్రాలు కాకుండా, ఈసారి ప్రతి సబ్జెక్టుకు ఒకే ప్రశ్నపత్రం ఉండనుంది. పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:50 గంటల వరకు కొనసాగుతాయి. నిమిషం నిబంధనపై విద్యార్థుల్లో ఉన్న ఆందోళనను పరిగణనలోకి తీసుకుని, ఈసారి 5 నిమిషాల వెసులుబాటు కల్పించారు. అంటే 9:35 గంటల వరకు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతిస్తారు. పకడ్బందీగా నిఘా ఏర్పాట్లు పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం విద్యాశాఖ కఠిన చర్యలు చేపట్టింది: మొత్తం 381 మంది సిబ్బందిని విధుల్లో నియమించారు. 312 మంది ఇన్విజిలేటర్లు, 41 మంది సీఎస్ (CS)లు, 41 మంది డీఓ (DO)లు పర్యవేక్షించనున్నారు. నలుగురు రూట్ ఆఫీసర్లు, ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తాయి.28 సమస్యాత్మక కేంద్రాల్లో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచారు. ప్రతి కేంద్రానికి ఒక ఏఎన్ఎం (ANM)ను కేటాయించి ప్రాథమిక చికిత్స సౌకర్యాలు కల్పించారు. అలాగే, విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సు సర్వీసులను కూడా సమన్వయం చేశారు. విద్యార్థులకు సూచన: "పరీక్షా కేంద్రానికి కనీసం 30 నిమిషాల ముందే చేరుకోవాలి. మొబైల్ ఫోన్లు అనుమతించబడవు. హాల్ టికెట్లను జాగ్రత్తగా ఉంచుకుని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి."
జె. శారద, జిల్లా విద్యాశాఖాధికారి

## పోతారం భూములపై దొంగ పట్టాల ఆరోపణలు

### జిల్లా కలెక్టర్‌కు దళిత నాయకుడి ఫిర్యాదు

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మార్చు 9: ముత్తారం మండలం పోతారం గ్రామంలోని 59 సర్వే నంబర్ల భూములపై అక్రమ పట్టాలు జారీ చేసి కొందరు వ్యక్తులు రైతుబంధు, బ్యాంకు రుణాలు, రుణమాఫీ లబ్ధులు పొందుతున్నారని ఆరోపిస్తూ మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను పెద్దపల్లి జిల్లా



కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.
పోతారం గ్రామంలో ఉన్న ఈ అసైన్మెంట్ భూములకు సంబంధించి 2006 నుంచి 2025 వరకు అసైన్మెంట్ కమిటీ ద్వారా ఎవరెవరికి పట్టాలు ఇచ్చారో వివరాలు వెల్లడించాలని ఆయన కోరారు. గత 50 సంవత్సరాలుగా ఆ భూములపై సాగు చేసుకుంటూ జీవిస్తున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.
ఇక కొందరు వ్యక్తులు 59 సర్వే నంబర్లకు అక్రమంగా పట్టాలు చేయించుకుని బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటూ రైతుబంధు, రైతు రుణమాఫీ వంటి పథకాల లబ్ధులు పొందుతున్నారని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.
ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఊట్ల శ్రీను తెలిపారు.

## కాన్సిరాం బహిరంగ సభకు అనుమతి మంజూరు చేసిన పోలీసులు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 9 (ప్రజాజ్యోతి ) మార్చి 15న సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద మాన్యవర్ కాన్షీరామ్ జయంతి బహిరంగ సభ కు అనుమతి ఇచ్చిన డీఎస్పీ కి బీఎస్పీ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియచేసారు బహుజన ఆశాజ్యోతి, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ శ్రీ కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని మార్చ్ నెల 15వ తేదీన సిరిసిల్లలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అనుమతి మంజూరు చేసిన సిరిసిల్ల డీఎస్పీ కి బీఎస్పీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు ఈ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు కొమ్మాట అశోక్ మాట్లాడుతు బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా కాన్షీరామ్ చేసిన పోరాటాన్ని, వారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని .అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ సభను విజయవంతం చేయడానికి రాజన్న





సిరిసిల్ల జిల్లా నలుమూలల నుండి బహుజన బిడ్డలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కో-ఆర్డినేటర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుందుల వెంకన్న పార్టీ నాయకులు లింగంపల్లి మహేష్, ఎడ్ల అరుణ్, కొమ్మెట వేణు తదితరులు పాల్గొన్నారు.

## రవన్న పదవ వర్ధంతి సభకు హాజరుకావాలి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 09: కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టీయూసీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖనిలో రవన్న పదవ వర్ధంతి సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రవన్న పదవ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా పోరాటాల నేపథ్యంలో ఎదిగిన రవన్న ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ప్రజాపంథా రాజకీయాలను విశ్వసించి అతివాద, మితవాద విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలతో సన్నిహితంగా పనిచేశారని పేర్కొన్నారు. పార్టీకి సుమారు 26 ఏళ్లపాటు రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా సేవలందించిన రవన్న ప్రజా ఉద్యమాల బలోపేతానికి విశేష కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలు, సోషలిస్టు సమాజం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజాస్వామిక పోరాటాలను మరింత బలోపేతం





చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, మార్త రాములు, గుమ్మడి వెంకన్న, తీగుట్ల రాములు, మాటేటి పోషం, ఇనుగాల రాజేశ్వర్, కలువల రాయమల్లు, కృష్ణస్వామి, నాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మార్చి 9: జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు గడువు నేటితో ముగియనున్నట్లు పార్టీ నాయకులు పీఓసీ మెంబర్ సాధక్ మూల హరీష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కొత్తగా సభ్యత్వం తీసుకునేవారు, ఇప్పటికే సభ్యత్వం ఉన్న వారు రెన్యువల్ చేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ ఉద్యమి సభ్యత్వంతో పాటు కార్యకర్తలకు భీమా సౌకర్యాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.5 లక్షలు, రెండు కాళ్లు లేదా రెండు చేతులు కోల్పోతే రూ.5 లక్షలు, ఒక కాలు లేదా ఒక చెయ్యి కోల్పోతే రూ.2.5 లక్షలు, పూర్ణ వైకల్యం కలిగినా రూ.5 లక్షల భీమా వర్తిస్తుందని తెలిపారు. వార్షిక సభ్యత్వ రుసుము రూ.400 మాత్రమేనని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కోసం పేరు, ఫోటో, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలను సూచించిన సెల్: 9666681234 నంబర్‌కు పంపాలని సూచించారు పెద్దపల్లి నియోజకవర్గంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉద్యమి సభ్యత్వం తీసుకుని పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

# జియంను కలిసిన దండు సారయ్య



**ఇల్లందు, మార్చి 9, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్యను సోమవారం 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. 13వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వార్డులోని ఇతర సమస్యలను కాలయాపన చేయకుండా పూర్తి చేయాలని తెలిపారు. 13వ వార్డు ప్రజలకు మంచినీటిని ప్రతిరోజు సరఫరా చేయాలని తెలిపారు. 13వ వార్డుకు గతంలో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు కావడం జరిగిందని, దానిని ఓపెన్ చేయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లకు కోసం సింగరేణి ఓబీ మట్టిని వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 13వ వార్డు నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని జియం హామీ ఇచ్చినట్లు వార్డు కౌన్సిలర్ దండు సారయ్య తెలిపారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

- వేల్పుల విజేత, ఐసీడీసిఎస్ అధికారిణి
- జర్నలిజం రంగంలో మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి
- సంతోష్ చక్రవర్తి,టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు
- గృహిణులే ఇంటిని నడిపించే శక్తులు
- అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్-- హెచ్ 2843),ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజం లోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీసిఎస్ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు వృత్తి జీవితంలో కూడా మహిళలు ముందంజలో నిలవడం సమాజానికి ఆదర్శమని అన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే పురుషుల సహకార ఎంతో అవసరమని అన్నారు. నా భర్త సహకారమే నా ఈ విజయ రహస్యం తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ నేను ఈరోజు ఈ స్థాయిలో నిలబడి మీ ముందు మాట్లాడుతున్నాను, అంటే దానికి నా భర్త అందించిన పూర్తి సహకారమే నా విజయానికి కారణమని విజేత భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను చేరుకోవాలంటే భర్తతో వెన్నుదన్నుగా నిలిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ హారిక నాయుడు మాట్లాడుతూ మహిళా సాధికారత మాటల్లోనే కాకుండా కార్యరూపంలో కనిపించాలన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలను కొనియాడుతూ, క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తు చేశారు. ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ లు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో మహిళా విలేకరులు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ హారిక నాయుడు,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్ ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారిణి రమాదేవి,న్యాయవాది శృతి, ఏఎస్ఐ పి లక్ష్మి,విలేకరి నవజీవన ప్రియ,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్రావు,ప్రెస్ క్లబ్ కోశాధికారి భద్రయ్య,జిల్లెల మహేష్, యాంకర్ నాయిని స్వాతి, యాంకర్ హర్షిక, యాంకర్ రేష్మ, అంతోటి నాగమణి,గౌరవరపు సునీత తదితరులతో పాటు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో విలేకరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. వెలుగుమట్ల భూదాన్ భూములకు చెందిన సిరికొండ కళ్యాణి తన ఇల్లు కూల్చేశారని, తనకు ప్రభుత్వం తరపున అందించే సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలంలో సారధి నగర్ కు చెందిన గాలి నాగేశ్వరమ్మ తాము గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇంటిని రోడ్డు విస్తరణలో తొలగించాలని చూస్తున్నారని,తమకు ఆర్థిక సహాయం చేసి,మరోచోట ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం పట్టణానికి చెందిన దళిత వర్గీయులు గత ప్రభుత్వంలో 320 మంది లబ్ధిదారులకు దళిత బంధు నిధులు మంజూరి అయి ఉన్నాయని, వాటిని తమకు మంజూరు చేసి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కు రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# మిలియన్ మార్చ్‌కు అధిక సంఖ్యలో తరలిరావాలి

- ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు



**నేలకొండపల్లి, మార్చి 9 ప్రజా జ్యోతి :** తెలంగాణ అమరువీరుల ను స్మరించుకునేందుకు మంగళవారం హైద్రాబాద్ లో తలపెట్టిన చలో గన్పార్క్ ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం గ్రేట్ మిలియన్ మార్చ్ డే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మిలియన్ మార్చ్ లో గ్రామా గ్రామానా పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. గ్రేట్ మిలియన్ మార్చ్ డే విజయవంతం చేసి తెలంగాణ అమరవీరుల ను స్మరించుకుందామని పేర్కొన్నారు. తెలంగాణ హక్కుల దినంగా పాటించేందుకు ప్రతీ ఉద్యమకారులు అమరువీరుల స్థూపం వద్ద కు తరలిరావాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకుసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ నాయకులు తీగ రాములు, మందడి వెంకటేశ్వరరావు, జీ.అంజి, ఎస్.యాకయ్య, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల భయం వద్దు.. ఏకాగ్రతతో చదివితే విజయం సులభం

- తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం
- ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలల్లో అవగాహన









**అన్నపురెడ్డిపల్లి, మార్చి 9,ప్రజాజ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలంలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సంసిద్ధతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఎర్రగుంట, రాజాపురం, అన్నపురెడ్డిపల్లి, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల, తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల మరియు కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి విద్యాసంస్థలలో చదువుతున్న మొత్తం 287 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. పరీక్షల భయాన్ని దూరం చేసుకొని మానసికంగా, శారీరకంగా ఎలా సిద్ధం కావాలో నిపుణులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ కొత్తపల్లి సుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పరీక్షల వరకు మొబైల్ ఫోన్‌ను దూరంగా పెట్టి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మోటివేషనల్ స్పీకర్ సునీత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా క్రమశిక్షణతో కృషి చేస్తే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని చెప్పారు. పదవ తరగతి అనంతరం ఎలాంటి కోర్సులు ఎంపిక చేసుకోవాలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట, మండల విద్యా వనరుల కేంద్రం మరియు కేజీబీవీ పాఠశాలలో ఈ అవగాహన తరగతులు నిర్వహించారు. అనంతరం 287 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, స్కేలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, గాయం వెంకటేశ్వర్లు, సాంఘిక గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు బాలకృష్ణ, సుధాకర్, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు శిరీష, నాగమణి, తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు స్వాతి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

- రూ కోటితో అంతర్గత రహదారులకు శంకుస్థాపన










**ఇల్లందు, మార్చి 9, ప్రజాజ్యోతి:** అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం పలు గ్రామాలలో రూ. కోటి వ్యయంతో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం రొంపేడు సెంటర్ లో మహిళలకు తడి, పొడి చెత్త బుట్టలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో పని చేస్తుందని స్పష్టం చేశారు. గత పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇచ్చినప్పటికీ పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధి మనందరి భాధ్యత అని, గ్రామంలో ఉన్న సమస్యలు మనందరం కలిసి కట్టుగా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా మన గ్రామంలో ఉన్న సమస్యలు అధికారులు మనం అందరం కలిసి షరిష్కారం దిశగా ప్రయాణం చేద్దామన్నారు. అనంతరం రొంపేడు ప్రాథమిక ఆసుపత్రి సెంటర్ ను సందర్శించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ఏఈ తో ఫోన్లో మాట్లాడి వైద్యశాలలో షార్ట్ సర్క్యూట్ సమస్యను పరిష్కరించాలని, 33 కెవి లైన్ తక్షణమే తొలగించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, తిలక్ నగర్, మామిడి గుండాల, కొమ్ముగూడెం సర్పంచులు దనసరి స్రవంతి రాజు, ఈసం బాలకృష్ణ, తాటి యశోద రాంబాబు, నాయకులు పూనెం సురేందర్, ఎట్టి హరికృష్ణ, కునుసోత్ రాము, దండగల శివ, యంపిడిఓ దన్ సింగ్, హౌసింగ్ ఏఈ, స్వాతి ఆర్ అండ్ బి ఏఈ రాజు, డిఈ రామకృష్ణ, డాక్టర్ కవిత, వ్యవసాయ శాఖ ఏఓ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్









**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి9 :ప్రజాజ్యోతి** జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అదేవిధంగా వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు,ఆహారపదార్థాల నాణ్యత,పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు, భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీవీబీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ--ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు. వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి ఎంఈఓ సత్యనారాయణ,ఎంపీడీవో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాలల బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్,



కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూసీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

మొదటిపేజీ తరువాయి..

నల్ల చెరువు అభివృద్ధి చూస్తే ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైడ్రా పునరుద్ధరించిన కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభించి ఆయన మాట్లాడారు. సీఎంగా మీ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆనాడు ఎంపీగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఉన్నా నిధులు లేక చేయలేకపోయా. ఇప్పుడు అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాను. చెరువుల పునరుద్ధరణ వల్ల పేదలకు నష్టం కలిగి ఉండవచ్చు. గతంలో తాను మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న సమయంలో నిధులు లేక ఈ నల్లచెరువును అభివృద్ధి చేయలేక పోయినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. కూకట్‌పల్లిలో ప్రస్తుతం నల్లచెరువు అభివృద్ధిని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌ను 100 శాతం అభివృద్ధి చేస్తానన్నారు. కూకట్‌పల్లిలో నల్లచెరువును హైడ్రా పునరుద్ధరించగా,సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నల్లచెరువుకు గంగా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత అభివృద్ధి తో పాటు సంక్షేమంపై దృష్టి పెడతామని తెలిపారు. ఏ పేదవాడి ఇళ్లు కూలగొట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణలో నిర్వాసితులకు న్యాయం చేస్తామని ప్రకటించారు. హైడ్రా తెచ్చినప్పుడు చాలా విమర్శలు వచ్చాయన్నారు. చెరువులు, కాల్వలు ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తే అనేక ఇబ్బందులొస్తాయని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించాలంటూ ఈ సందర్భంగా చెరువులు, నాలాల ఆక్రమణదారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందన్నారు. అలాగే నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించారు.



చెరువులను అభివృద్ధి చేసుకోవాలని ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. కొందరికి కష్టం వచ్చినా.. బాధపడినా చెరువులను అభివృద్ధి చేస్తున్నామని కుండబద్దలు కొట్టారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరుతున్నానంటూ ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ఢిల్లీలో కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. ఢిల్లీ లాంటి పరిస్థితులు మనం తెచ్చుకోకూడదంటూ హైదరాబాద్ నగర ప్రజలకు తెలంగాణ సీఎం హితవు పలికారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకోవాలంటూ నగర ప్రజలకు సీఎం రేవంత్ సూచించారు. హైడ్రా మొదలైనప్పుడు చాలా విమర్శలు, ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కానీ అవన్నీ తాను మౌనంగా భరించానన్నారు. కానీ ఇప్పుడు ఈ డెవలప్‌మెంట్ చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుంటే తనను తిట్టిన తిట్లు కూడా ఆశీర్వాదంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇక్కడ అనధికారికంగా నివాసాలు నిర్మించుకున్న కొందరని ఇబ్బంది పెట్టి ఉంటామని.. వారందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. చెరువులు కబ్జాకు గురైతే వరదలు వస్తే ఇంట్లోకి వచ్చి మన వస్తువులు మొత్తం మునిగిపోతాయని వివరించారు. చెరువులను ఆక్రమించిన వాళ్ళు సహకరించాలని కోరుతున్నానని తెలిపారు. ఇలాంటి ప్రదేశాల్లో మహిళలకు స్వయం సహాయక స్టాల్స్ ఏర్పాటు చేయమని చెప్పానని గుర్తు చేశారు. చిన్న పిల్లలకు ఆట స్థలం కోసం కూడా ఈ పార్క్‌లు పనికి వస్తాయన్నారు. ఇక్కడ ఇంతకు ముందు కోరినట్లు షటిల్ కోర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. నాలాలకు రక్షణగా గోడలు కట్టాలన్నారు. ఢిల్లీలో పార్లమెంట్‌కు సెలవులు ప్రకటించే పరిస్థితి పొల్యూషన్ వల్ల వచ్చిందని గుర్తు చేశారు. ముందు చూపు లేక ఢిల్లీకి ఆ పరిస్థితి వచ్చిందన్నారు. బొంబాయిలో వర్షం కురిస్తే ఇంట్లోంచి బయటకి రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కి రావద్దంటే మూసీ ప్రక్షాళన చేయాల్సిందేనని కుండబద్దలు కొట్టారు. మూసి ప్రక్షాళన వద్దంటే అది హైదరాబాద్ ఫ్యూచర్‌ను అడ్డుకున్నట్లేనని పేర్కొన్నారు. నిధులు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. మంచి అధికారులను మీకు ఇచ్చానని తెలిపారు. పని చేయించుకోవడం మీ వంతు అంటూ ప్రజలకు సూచించారు. సరైన డాకుమెంట్స్ ఉంటే టీడీఆర్ ఇవ్వమని చెప్పానని గుర్తు చేశారు. ఇక్కడ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోకండంటూ ప్రజలకు హితవు పలికారు. తాను కష్ట కాలంలో ఉన్నప్పుడు ఇక్కడ తనను ఎంపీగా గెలిపించారని చెప్పారు. తన తల తాకట్టు పెట్టయినా అప్పు తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. పార్టీలకు అతీతంగా ఇక్కడ అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. అందరు అభివృ కి సంపూర్ణంగా సహకరిస్తారని తాను భావిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

## ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రభావం

మొదటిపేజీ తరువాయి..

రెస్టారెంట్లపై తీవ్రంగా పడింది. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతల కారణంగా ఎల్పీజీ సిలిండర్ల సరఫరా హఠాత్తుగా నిలిచిపోయిందని, దీంతో రేపటి నుంచి నగర వ్యాప్తంగా హోటళ్లను మూసివేస్తామని బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ పేర్కొంది. తీవ్ర కమర్షియల్ గ్యాస్ కొరత కారణంగా రేపటి నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను నిర్వహించలేమని ఆ ప్రకటనలో తెలిపింది. గ్యాస్ సరఫరా దాదాపు పూర్తిగా ఆగిపోయిందని, అందుకే తాము ఈ నిర్ణయం తీసుకుంటున్నామని వెల్లడించింది. యుద్ధం నేపథ్యంలో 70 రోజుల వరకు గ్యాస్ సరఫరాకు గ్యాస్ కంపెనీలు హామీ ఇచ్చాయని, కానీ అందుకు విరుద్ధంగా గ్యాస్ సరఫరా చేయడం లేదని ఆ ప్రకటనలో తెలిపింది. అందుకే ఈ నెల 10వ తేదీ నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను మూసివేస్తున్నట్లు పేర్కొంది.

## నకిలీ మందుల విక్రయంపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి..

సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా నాణ్యతలేని, అనుమానాస్పద మందులు గుర్తించిన వెంటనే అన్ని మెడికల్ షాపులకు ఎస్ఎంఎస్ ద్వారా అలర్ట్ పంపిస్తున్నారు. దీంతో ఆ మందుల విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని మెడికల్ షాపులకు సూచనలు అందుతాయి. ప్రజలకు హానికరంగా మారే మందులు మార్కెట్‌లో అమ్మకుండా ముందుగానే అడ్డుకోవడమే ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. నాణ్యతలేని మందులు అమ్మడం వల్ల రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టింది. ఈ కొత్త వ్యవస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులను ప్రభుత్వం అనుసంధానం చేస్తోంది. ఒకసారి అలర్ట్ జారీ అయిన వెంటనే ప్రతి ఫార్మసీకి సమాచారం చేరేలా డిజిటల్ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఔషధాల నాణ్యత, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధునిక వ్యవస్థలను ప్రవేశపెట్టి మందుల నియంత్రణను మరింత కట్టుదిట్టం చేసేలా డీసీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# ప్రజాసేవలో పోలీసులు ముందంజ

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నట్లు సిఎం తెలిపారు. ఛాలెంజ్ లు రెండు రకాలు.. ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ఛాలెంజ్ అన్నారు. రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చన్నారు. కానీ అడాప్టివ్ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోదించలేమని గుర్తు చేశారు. రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు. సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు. సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన



ఒడకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం అని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి. అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమేనని అన్నారు. ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది.. ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు. అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు.

ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది. సైబర్ క్రైమ్ అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం.. మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది. పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి. పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్.. ఆటో ప్రమోషన్ ఉండదు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందేనని అన్నారు.అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి. ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించుకోవచ్చుని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి వచ్చిన సిఎంకు పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967